# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 20, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు






2లో

## అట్రాసిటీ కేసుల పరిష్కారానికి దృష్టి సారించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద



# స్పీకర్ ఆర్డర్ శిరసావహిస్తా...

2లో

హన్మకొండ బ్యూరో,ప్రభాతవార్త : పార్టీ పిరయింపు విషయంలో స్పీకర్ ఆర్డర్ శీరసావ హిస్తా... కడియం జిల్లాలో ఒక ఐకాన్.. ఉప ముఖ్యమంత్రి పిలిచి మీ సీనియరిటీ అవరసం అని పిలిస్తే జాయిన్ అయ్యా. పదవులు ఎప్పుడు దుర్వినియోగం చేయలేదు. పని మాత్రమే చేశా అని శుక్రవారం ఒక ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వాళ్ళు చేస్తే సంసారం... వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారం.... అధికారంలో ఉన్న పదేళ్ళలో 36 మంది ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపిం చారు. అందు లో ఏ ఒక్కరూ ఎందుకు రాజీనామా చేయలేదని మాజీ సీఎం కేసీఆర్ గారిని ప్రశ్నిం చారు. వాళ్ళు చేస్తే సంసారం వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో పండుకుంటున్నాడని అన్నారు. అప్పుడు లేని విలువలు ఇప్పుడే వచ్చాయా అని ప్రశ్నించారు...

నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంలో కలిసా.. | నియోజక వర్గానికి వెయ్యి కోట్లు పైగా మంజూరి.. | ఉపముఖ్య మంత్రి పదవి పిలిచి ఇచ్చారు..



2లో

## సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె!

**డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు..**

**20 మంది బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి సురేఖ..**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : స్టేట్ ఎండోమెంటు శాఖ పరిధిలోని పలువురికి డెత్ గ్రాట్యూటీ సత్వరంగా ఇప్పించినందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకి బాధిత కుటుంబీకులు ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు. సురేఖమ్మ. నువ్వు సల్లంగుండాలె అంటూ భావోద్వేగ వచనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు డెత్ గ్రాట్యూటీని శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. అయితే, డెత్ గ్రాట్యూటీ ఇచ్చినందుకు దేవాదాయ శాఖ మంత్రి సురేఖకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



2లో

## నిషేధిత గంజాయి కేసులో నిందితుల అరెస్ట్..

*1.230కిలోల ఎండు గంజాయి స్వాధీనం..*

*స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.61,500*

*నిందితులంతా మల్హర్‌రావు మండలానికి చెందిన వారే..*

*వివరాలు వెల్లడించిన కాటారం డిఎస్పీ సూర్యనారాయణ*

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలంలో నిషేధిత గంజాయి కేసులో 4నిందితులైన మల్హార్‌రావు మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన యాదండ్ల నవదీప్, కొండంపేట గ్రామానికి చెందిన కంపల్లి సాయి కుమార్(బబ్లూ), మల్లారం గ్రామానికి చెందిన భూక్య రాజు, ఎండి అజారోద్దిన్‌లను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# స్పీకర్ ఆర్డర్ శిరసావహిస్తా...

### కడియం జిల్లాలో ఐకాన్...
### నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వంలో కలిసా....
### నియోజక వర్గానికి వెయ్యి కోట్లు పైగా మంజూరి....
### ఉప ముఖ్య మంత్రి పదవి పిలిచి ఇచ్చారు..



**హన్మకొండ బ్యూరో,ప్రభాతవార్త :** పార్టీ ఫిరాయింపు విషయంలో స్పీకర్ ఆర్డర్ శిరసావిస్తా.. కడియం జిల్లాలో ఒక ఐకాన్.. ఉప ముఖ్యమంత్రి పిలిచి మీ సీనియరిటీ అవసరం అని పిలిస్తే జాయిన్ అయ్యా. పదవులు ఎప్పుడు దుర్వినియోగం చేయలేదు. పని మాత్రమే చేశా అని శుక్రవారం ఒక ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వాళ్ళు చేస్తే సంసారం... వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారం.... అధికారంలో ఉన్న పదేళ్ళలో 36 మంది ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుని ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. అందులో ఏ ఒక్కరూ ఎందుకు రాజీనామా చేయలేదని మాజీ సీఎం కేసీఆర్ గారిని ప్రశ్నించారు. వాళ్ళు చేస్తే సంసారం వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో పండుకుంటున్నాడని అన్నారు. అప్పుడు లేని విలువలు ఇప్పుడే వచ్చాయా అని ప్రశ్నించారు. ..

#### సభ్యత, సంస్కారం మరచి వ్యక్తిగత విమర్శలు రాజకీయాలకు మంచిది కాదు...

కొంతమంది స్థాయిని మరచి సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయాలకు మంచిది కాదని హితవు పలికారు. వాళ్ళ లాగా నాకు మాట్లాడటం వచ్చని కానీ తాను చదువుకున్న చదువు, సమాజంలో ఉన్న మర్యాద వల్ల మాట్లాడేందుకు సభ్యత అడ్డువస్తుందని అన్నారు. వాళ్ళ వ్యాఖ్యలను వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉండి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా, అవినీతి అక్రమాలకు పాల్పడుతు, చిలిపి పనులు చేసి దళిత బంధు అమ్ముకుని, బి ఫాం అమ్ముకున్న వ్యక్తులు ఈ రోజు సుద్ద పూసల లాగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయ విధానాలపై, అభివృద్ధి పనుల పైన మాట్లాడితే సమాధానం చెప్పవచ్చు కానీ ఇలాంటి దిగజారుడు మాటలకు ఎలాంటి సమాధానం చెప్పాలని అన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్లే రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని విమర్శించారు. ..

#### నేను అడుక్కోలేదు... వాళ్లే పిలిచి పదవులు ఇచ్చారు....

నియోజకవర్గ అభివృద్ధే ఎజెండగా పని చేస్తానని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలు నన్ను గెలిపించారాని అన్నారు. గత 15ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి జరిగిన నష్టాన్ని కొంతైనా పుడ్చాలనే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని తెలిపారు. నేను పదవిలో ఉండి భూకబ్జాలు చేయలేదని.. సెటిల్ మెంట్లు చేయలేదని.. అవినీతి చేయలేదని స్వార్థం కోసం పని చేయలేదని అన్నారు. నాకు వచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని ఉమ్మడి జిల్లా అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కృషి చేశానని తెలిపారు. నేను ఏనాడు ఎవరిని పదవులను అడుక్కో లేదని.. కేసీఆర్ గారే ఢిల్లీలో ఉన్న నన్ను పిలిచి డిప్యూటీ సీఎం చేశారన్నారు. వ్యక్తిగతంగా నేను పార్టీ ఫిరాయింపులను సమర్థించనని కానీ వ్యక్తి గత ఇష్టాయిష్టాలకన్నా నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమని భావించి వెళ్లానని తెలిపారు...

#### ప్రజల చేత, పార్టీల చేత తిరస్కరించబడిన వ్యక్తివి నువ్వు.....

ఢిల్లీలో ఇంటింటికి తిరిగి పార్టీలో చేర్చుకోమని అడిగితే తిరస్కరించిన వ్యక్తి ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. నీ గొప్పతనం ఏంటో తెలియదా. మేడారంలో మహిళలు పార్టీలోకి రావద్దన పూజలు చేశారని అన్నారు. ఎవరెన్ని వ్యక్తిగత దూషణలు చేసినా వాటికి వెరవకుండా ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నని తెలిపారు. స్పీకర్ మా అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ నెల ఆఖరు వరకు స్పీకర్ కు నా వివరణ పంపిస్తానని తెలిపారు. స్పీకర్ నిర్ణయం బట్టి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని అన్నారు. పార్టీ మారిన వారిలో నేనే మొదటి వాడిని కాదు, చివరి వాడిని కాదని అన్నారు. నేను ఎవరి దగ్గర మోకరిల్లే వ్యక్తిని కాదని కాబట్టి కడియం శ్రీహరి ఎప్పుడూ ఐకాన్ గానే ఉంటాడని స్పష్టం చేశారు.

#### రాజకీయ జన్మనిచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఎంత చేసినా తక్కువే.....

ఈ రోజు రాష్ట్రంలో కడియం శ్రీహరికి ఈ హోదా, పేరు ఉందంటే దానికి కారణం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు పెట్టిన రాజకీయ భిక్ష మాత్రమే అని అన్నారు. స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 21 నెలలోనే 1025కోట్ల పైచిలుకు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సాగు నీరు, విద్యా, వైద్యం తో పాటు విద్యుత్ రంగాలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. 148 కోట్లతో దేవాదుల ఉప కాల్వల మరమ్మత్తు చేయడం ద్వారా చివరి ఆయకట్టు వరకు గోదావరి నీళ్లు వెళ్తున్నాయని అన్నారు. లింగాల ఘనపూర్ మండలంలో తొలిసారి అనేక చెరువులు నింపుకున్నామని అన్నారు. దేవాదుల 3దశ 6వ ప్యాకేజీ సవరించిన అంచనాలకు 1015 కోట్లతో చేపట్టనున్న పనుల ద్వారా నాలుగు నియోజకవర్గాలలో 78వెల ఎకరాలకు సాగు నీరు అందనుందని తెలిపారు. రానున్న ఏడాది లో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో 45.50కోట్లతో 100 అస్పత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో రైతులకు విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు అనేక సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నిషేధిత గంజాయి కేసులో

# నిందితుల అరెస్ట్..

### 1.230కిలోల ఎండు గంజాయి స్వాధీనం..
### స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.61,500
### నిందితులంతా మల్హర్‌రావు మండలానికి చెందిన వారే..
### వివరాలు వెల్లడించిన కాటారం డిఎస్పీ సూర్యనారాయణ

**కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో నిషేధిత గంజాయి కేసులో 4నిందితులైన మల్హర్‌రావు మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన యాదండ్ల నవదీప్, కొండంపేట గ్రామానికి చెందిన కంపల్లి సాయి కుమార్(బబ్లూ), మల్లారం గ్రామానికి చెందిన భూక్యా రాజు, ఎండి అజారొద్దీన్‌లను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం కాటారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కాటారం డిఎస్పీ సూర్యనారాయణ వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు గురువారం ఉదయం కొయ్యూర్ ఎస్సై నరేష్ సిబ్బందితో కలిసి గట్టుపల్లిలో మూసివేయబడిన ప్రభుత్వ పాఠశాల వద్ద గంజాయి రవాణా, అమ్మకం, కొనుగోలు చేస్తున్న నలుగురు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. దీంతో అట్టి నిందితులను విచారించగా గత కొంతకాలంగా నలుగురు వ్యక్తులు గంజాయి త్రాగుడుకు అలవాటు పడి, ఇట్టి గంజాయిని నిందితుల్లో ఇద్దరు గత నెల 14న ఒడిషాలోని మారుమూల ప్రాంతం అయిన మోటు అనే గ్రామానికి బస్సులో వెళ్లి అక్కడ గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, గత నెల 17న తీసుకు వచ్చి అందులో కొంత గంజాయిని నిందితులు సేవించినట్లు తెలిపారు. మిగిలిన దానిని మరో ఇద్దరు వ్యక్తుల ద్వారా చిన్న చిన్న పాలిథిన్ కవర్‌లలో సుమారు 100గ్రాములు నింపి ఒక్కో దాన్ని రూ.500ల చొప్పున గంజాయి తాగే అలవాటు ఉన్న చుట్టుపక్కల గ్రామాలలోని వ్యక్తులకు అధిక ధరకు అమ్మించి వచ్చిన వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇద్దరు వ్యక్తులు ఒడిషా నుండి కొనుక్కొని వచ్చిన గంజాయిని మరో ఇద్దరు వ్యక్తులకు అమ్మిందేకు చేస్తున్న క్రమంలో గట్టుపల్లిలోని మూసివేయబడిన ప్రభుత్వ పాఠశాల వద్దకు రాగా కొయ్యూర్ ఎస్సై నరేష్ సిబ్బందితో కలిసి వారిని పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీన పర్చుకున్న గంజాయిని తూకం వేయగా 1.230కిలోల గంజాయి అని దాని విలువ సుమారుగా రూ.61,500/- ఉంటుందని తెలిపారు. గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను నిందితుల నుండి స్వాధీన పర్చుకొని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం కాటారం డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ.. యువత మత్తుకు బానిసై వారి విలువైన భవిష్యత్తును పాడు చేసుకోకూడదని, గంజాయికి బానిసై నేరాలకే పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, కాటారం సిఐ నాగార్జున రావు కొయ్యూర్ ఎస్సైలు వడ్లకొండ నరేష్, వి,రాజన్ కుమార్, సిబ్బందిని అభినందించారు.



# సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె!

### డెత్ గ్రాట్యుటీ సత్వరంగా ఇచ్చినందుకు మంత్రికి బాధిత కుటుంబీకుల కృతజ్ఞతలు.. 20 మంది బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు అందజేసిన మంత్రి సురేఖ..

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** స్టేట్ ఎండోమెంట్ శాఖ పరిధిలోని పలువురికి డెత్ గ్రాట్యుటీ సత్వరంగా ఇప్పించినందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖకి బాధిత కుటుంబీకులు ఆత్మీయ కృతజ్ఞతలు తెలిపారు. సురేఖమ్మ... నువ్వు సల్లంగుండాలె అంటూ భావోద్వేగ వచనాలతో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు డెత్ గ్రాట్యుటీని శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేశారు. అయితే, డెత్ గ్రాట్యుటీ ఇప్పించినందుకు దేవాదాయ శాఖ మంత్రి సురేఖకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం తన పేషీలో 20 బాధిత కుటుంబాలకు రూ. కోటి ఐదు లక్షలు స్వయంగా ఇచ్చారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆరుగురు ఎండోమెంటు ఉద్యోగుల కుటుంబాలకు, రిటైర్ అయిన ఉద్యోగులకు, ఉపనయనం బెనిఫిట్స్, ఎడ్యుకేషన్ లోన్ సంబంధిత సాయాలను అందజేశారు. అయితే, ఈ గ్రాట్యుటీ ప్రక్రియను వేగవంతం చేసి, తమకు గ్రాట్యుటీ ఫండ్ త్వరితగతిన వచ్చేందుకు సాయం చేసిన మంత్రి సురేఖకు బాధిత కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఎండోమెంటు ఉద్యోగులకు ఎటువంటి కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల బాగోగులను మంత్రి సురేఖ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు మంత్రితో తమ సమస్యలు చెప్పుకుంటూ వాపోయారు. డ్యూటీలో తమ భర్త చనిపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని మంత్రి దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. అయితే, ఆర్థిక ఇబ్బంది ఉన్న మహిళలకు అండగా నిలిచేందుకు ఏదైనా మార్గాలను అన్వేషించి, తగు న్యాయం చేయాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను ఆదేశించారు. మన దేవాదాయ శాఖ కోసం సేవలు అందిస్తున్న క్రమంలో మరణించిన వారి కుటుంబాలకు కేవలం గ్రాట్యుటీ ఇచ్చి సరిపెట్టొద్దని, ఎక్కడ... ఏ విధంగా సాధ్యమైనా మన బాధ్యతగా సాయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. మంత్రి సురేఖ స్పందనకు బాధిత మహిళలు కన్నీరు పెడుతూ భావోద్వేగానికి గురయ్యారు. వారిని మంత్రి సురేఖ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, వెంకటేష్, రామకృష్ణరావు, పీఎస్ సోమరాజు, ఓఎస్డీ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల పరిష్కారానికి దృష్టి సారించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**వరంగల్ బ్యూరో ,19 సెప్టెంబర్, ప్రభాత వార్త :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని.. బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారసంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగాజిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్‌పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.ప్రతి నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో గుడుంబా, గంజా యి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయం లో ఇండ్లు లేని నిరుపేదలకు నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్ ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సమీక్ష లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి, డీఈఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యుఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి, ఏసీపీ లు రవీందర్, వెంకటేష్ ఎస్ హెచ్‌వోలు విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

*మహబూబబాద్ రూరల్,సెప్టెంబర్ 19,ప్రభాత వా*

జ్జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షత వహించి మాట్లాడుతూ... ఈ సంవత్సరం మహబూబాబాద్ జిల్లాలోని అత్యధిక ఉత్తీర్ణత శాతం,అత్యధిక అడ్మిషన్లు కలిగిన ఏకైక ప్రభుత్వ కళాశాలగా ఉందని , ఈ కళాశాల విద్యార్థులకు కావలసిన అనేక సౌకర్యాలు ఏర్పాటు



చేయడం జరిగిందని, క్రమశిక్షణతో కూడిన విద్య ,వారి భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దటకు సరలీకృతమైన, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టడం వలన ఉత్తీర్ణత శాతంలోనూ జిల్లా స్థాయిలో కళాశాల పేరు మొదటి వరుసలో ఉందన్నారు.ఈ సంవత్సరం ప్రథమ సంవత్సరంలో 302అడ్మిషన్లు సాధించి జిల్లాలోని అత్యధిక అడ్మిషన్లు పొందిన కళాశాలగా గుర్తింపు పొందిందని, దీనికి కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది తోడ్పాటు ఉండడం వల్ల సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సంవత్సరం అనేకమైన మార్పులు ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకుంటుందని వాటిని మేము అమలు చేస్తూ మంచి ఫలితాలు పొందడానికి కృషి చేస్తామన్నారు. అంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం ఎల్ సి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ కలిగి ఉంటే ఎంతటి కఠిన లక్ష్యాలను అయినా చాలా సులభంగా సాధించవచ్చని అమ్మాయిలు ఎలా ఉండాలంటే ఎవరి మీద ఆధారపడకుండా తన స్వశక్తితో ఆర్థిక స్వావలంబన పొందడానికి కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు ఆర్థిక స్వాతంత్రం సాధించే దిశగా తమ పయనం కొనసాగించాలన్నారు. ప్రతి విద్యార్థిని తన జీవితంలో ఎలాంటి స్థాయిలో ఉండాలో ఈ దశలోనే నిర్ణయించుకోవాలన్నారు. చదివు ఉంటే సమాజంలో ఎంతో గౌరవ !!స్థ

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయునికి సన్మానం

*నెల్లికుదురు,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

మండలంలోని శ్రీరామగిరి యుపిఎస్ పాఠశాల నుండి మండల కేంద్రం నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎస్ఏ బయాలొజీ ఉపాద్యాయునిగా బదిలీపై వెళ్ళిన పెరుమాండ్ల యాధగిరిని పాఠశాల అద్యాపక బృందం శుక్రవారం ఘనంగా శాలువా,పూలమాలతో సన్మానించినట్లు శ్రీరామగిరి యుపిఎస్ పాఠశాల ఎచ్ఎం బొమ్మరాతి సాయిలు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. ...శ్రీరామగిరి పాఠశాలలో 14నెలలపాటు విద్యార్దుల విద్యాభివృద్ధికి తనవంతుగా విశిష్ట సేవలందించారని,మా పాఠశాల నుండి బదిలీపై వెళ్ళడం విద్యార్దులకు,ఉపాద్యాయులకు తీరనిలోటని,తాను బదిలీపై వెళ్ళిన పాఠశాలలో వారి సేవలను వినియోగించుకునే అదృష్టం అక్కడి ఉన్నత పాఠశాల విద్యార్దులకు కలిగినట్లుగా తాము భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయుని,ఉపాద్యాయులు ఆలూరి విలియమ్స్,పి బాగ్యమ్మ,బి కవిత,గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి,కొత్త నర్సింహారెడ్డి,ఎం సుధాకర్,జక్కుల మాధురిలతోపాటు విద్యార్దులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఆత్మీయ వీడ్కోలు

*తరిగొప్పుల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని పిఎం ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కే మధుసూదన్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బానోతు రవీందర్‌కు ఘన వీడ్కోలు సమావేశం




ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి హాజరై మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీ తప్పనిసరి అని, ఉపాధ్యాయుని నుండి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లుట్లకు ప్రమోషన్ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బానోతు రవీందర్ పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు రవీందర్‌ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, మహమ్మద్ యూసుఫ్ పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి, మారోజు కవితశ్రీ, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, సయ్యద్ ఖాజా నసీరుద్దీన్, ఏలే నరేందర్, కౌడ లక్ష్మీనారాయణ, మచ్చ చిరంజీవులు, ఆంగోతు సుజాత,కుర్న మంజుల, తాళ్ళపల్లి ఉమా, సిఆర్పి మహాలక్ష్మి, కన్నారపు అనూష, శివగారి కరుణ, జంగ బాబు, వంశీ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలకు ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

దుర్గామాత మండపాలకు ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి అని సిఐ అబ్బయ్య తెలిపారు. బచ్చన్నపేట మండలంలో 26గ్రామాలు ఉండగా అందులో 15గ్రామాలలో మాత్రమే 21 దుర్గామాతల మండపాలు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. సెప్టెంబర్ 22న ప్రారంభమయ్యే రాబోయే శరన్నవరాత్రి వేడుకలకు దుర్గామాత మండపాలకు తప్పనిసరిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తప్పనిసరి అన్నారు. దుర్గామాత మండపాలను శాంతియుతంగా జరుపుకోవడానికి తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, దరఖాస్తుదారుడి పేరు, మొబైల్‌నంబర్, ఈమెయిల్ ఐడి, చిరునామా, ఉత్సవ సమితి పేరు, విగ్రహ ప్రతిష్టాపన స్థానం (ఆలయం, మండపం, కమ్యూనిటీ హాల్ మొదలైనవి), విగ్రహ సామగ్రి, ఎత్తు, సంస్థాపన, నిమజ్జన తేదీలు వంటి వివరాలను అందించాలన్నారు. అలాగే నిమజ్జన తేదీ, సమయం, ఊరేగింపు మార్గం శోభా యాత్రకు ప్రత్యామ్నాయ మార్గాల గురించిన వివరాలు కూడా రిజిస్ట్రేషన్‌కోసం అవసరం అన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోలీసులకు ప్రతీస్టేషన్ పరిధిలోని మండపాల సంఖ్యను నిర్ధారించడంలో సహాయపడుతుందని, బందోబస్తు ఏర్పాట్లలో సహాయపడుతుందని, స్థానం ఆధారంగా ఏవైనా సంఘటనలకు సత్వర ప్రతిస్పందనను అందిస్తుందని తెలిపారు







## ఎనిమిది కాళ్లు రెండు మొండాలతో వింత గొర్రె పిల్ల జననం

*ఇనుగుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానంలో చెప్పినట్లు ఇప్పటి వరకు అక్కడక్కడ కొన్ని వింత సంఘటనల గురించి వినే ఉంటాం. ఏనుగు



ఆకారంలో పంది పుట్టడం, రెండు తలల దూడ జన్మించడం, కోతి రూపంలో మనిషి జన్మించడం లాంటివి వినే ఉంటాం ఇప్పుడు మండల కేంద్రంలో కూడా అలాంటి ఒక వింత సంఘటనే ఒకటి చోటుచేసుకుంది వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని గొర్రెల కాపరి ఆవుల వెంకన్న కు ఓ గొర్రెల మంద ఉంది అయితే వాటిలో ఓ గొర్రె శుక్రవారం ప్రసవించి రెండు తలలు ఎనిమిది కాళ్లతో వింత గొర్రె పిల్లకు జన్మనిచ్చింది ఆ విషయం ఆ నోటా, ఈ నోటా అందరికీ తెలిసి గ్రామ ప్రజలందరూ ఆ వింత గొర్రెపిల్లను చూడడానికి తరలివెళ్లారని సమాచారం కాగా ఎనిమిదికాళ్ల వింత గొర్రెపిల్ల పుట్టిన కొద్దిసేపటికే మృతిచెందిందని యజమాని వెంకన్న తెలిపారు

## పేకాటరాయుళ్ల పట్టివేత

*భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

రత్నగిరి గ్రామంలో పేకాటరాయుళ్లను వంగర ఎస్సై దివ్య పట్టుకున్నారు. స్థానిక ఎస్ఐ దివ్య తెలిపిన వివరాల ప్రకారం రత్నగిరి శివారులో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా నాలుగు సెల్ ఫోన్లను,కొంత నగదు స్వాధీనం చేసుకుని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అన్న రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మహిళలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

గృహిణులగా నిత్యం శ్రమించే మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు రాంబాబు, నవత కోరారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోనీ తీగలవేణి పిహెచ్‌సిలో నిర్వహించిన ప్రత్యేక వైద్యశిబిరంలో పాల్గొన్న మహిళలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని, స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో గర్భిణీ స్త్రీలకు, ఇతర స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడంతో పాటు రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌లకు పంపించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యుడు సారంగం, వైద్య ఉద్యోగులు లోక్యానాయక్, శానుబేగం, రమేష్, అమల, స్నేహలత, వెంకటేశ్వర్లు, దాసు పాల్గొన్నారు.



## కడియం రాజీనామా ఎప్పుడూ..?

### - మండలకేంద్రంలో వెలసిన వాల్‌పోస్టర్ల కలకలం

*రఘునాథపల్లి, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ పార్టీ తరఫున స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో పోటీచేసి టిఆర్ఎస్ పార్టీ నాయకుల కష్టంతో గెలిచిన కడియం శ్రీహరి నీకు నిజాయితీ ఉంటే వెంటనే రాజీనామా ఎప్పుడు......? అన్న డిమాండ్‌తో కూడిన వాల్ పోస్టర్లు శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో అండర్‌పాస్ వద్ద గోడలకు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంటించడంతో దీనిపై ప్రజల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. వాల్‌పోస్టర్‌లో సుప్రీంకోర్టు న్యాయస్థానం మీద, స్పీకర్ ఆదేశాలపట్ల మీకు ఏమాత్రం గౌరవం ఉన్నా వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు మీ నిజాయితీని నిరూపించుకోవాలని అందులో పేర్కొన్నారు. అంతే కాకుండా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల చెమటకష్టంతో గెలిచి ప్రజాసమస్యలను విస్మరిస్తూ, వ్యక్తిగత ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. ప్రజలు ఎప్పుడూ కూడా ఇలాంటి




రాజకీయాలు ఎట్టి పరిస్థితులను సహించాలని స్పష్టం చేస్తూ వెంటనే కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బహిరంగంగా డిమాండ్ చేశారు. దీంతో మండలకేంద్రంలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.




# తెలంగాణ ప్రాశస్త్యాన్ని తెలియజేసేదే బతుకమ్మ

**-మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ తిరుమల, ఆదర్శ పాఠశాల చైర్మన్ కరుణాకర్ రావు**

**-ఆదర్శలో అలరించిన ముందస్తు బతుకమ్మ, దసరా సంబరాలు**

**-ఆకట్టుకున్న ఆదికావ్యం రామాయణ ప్రదర్శన**

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త





కాటారం: మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ, దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, స్థానిక మహిళలు తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేయడంతో పండుగ వాతావరణం ముందుగానే నెలకొంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆదికావ్యమైన రామాయణ ఇతిహాసంలోని విశేష దృశ్యాలను అద్భుతంగా ప్రదర్శించి వీక్షకులను అలరించారు. అనంతరం రావణాసురుడి దహనం, బాణసంచా ప్రదర్శన మరింత హోరుగా సాగింది. విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావులు మాట్లాడుతూ..బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని, ఇలాంటి వేడుకలు పిల్లల్లో పండగల ప్రాశస్త్యాన్ని తెలియజేస్తాయన్నారు. మన సంస్కృతిని భావితరాలకు చేరవేయడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్



జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మండల మోర్చా అధ్యక్షుల నియామకం

మహాముత్తారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మహాముత్తారం మండల కమిటీ ఎన్నిక సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, మంథని నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మహాముత్తారం మండల మోర్చా అధ్యక్షుల నియామకం జరిగినట్లు శుక్రవారం వెల్లడించారు. మహిళ మోర్చా మండల అధ్యక్షురాలుగా పులిసే కవిత, యువ మోర్చా మండల అధ్యక్షులుగా అజ్మీరా నవీన్ నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా ముత్యాల రాజు(మాజీ సర్పంచ్), ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా తోట దేవేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా మంద సారయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు బొచ్చు రమేష్‌లను నియమించినట్లు బిజేపీ ప్రకటించింది.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**-కస్తూరిభా కాటారం ప్రిన్సిపాల్ చల్ల సునీత**

**-కేజీబీవి కాటారంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు**

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కేజీబీవి కాటారం విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ చల్ల సునీత శుక్రవారం తెలిపారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు ఆడి పాడి సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, విజయ, కవిత, స్వప్న, సుజాత, శిరీష, సుజాత, నళిని, సరిత, రాజమణి, లక్ష్మి ్మ, శ్రావ్య, మౌనిక, రాజమణి, రాజేశ్వరి, అరుణ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డ బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవాలి

**-పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు**

**-శ్రీ సాయివాణి విద్యానికేతన్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు**

మల్హర్‌రావు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని శ్రీ సాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి ఆడబిడ్డ బతుకమ్మ పండుగను సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షి ఒచారు. పాఠశాలలో జరిగిన బతుకమ్మ వేడుకలలో ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి ్మ,రవళి, సౌజన్య, హర్ష, రమ్య, సాయి పల్లవి, బినా తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**-విద్యానికేతన్ కరస్పాండెంట్ బుర్ర వెంకటేష్ గౌడ్**

**-విద్యానికేతన్ ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు**

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, బతుకమ్మ అంటే 'బతుకు అమ్మ' అనే అర్థం కలిగి ఉంటుందని, ఇది మహిళల జీవితానికి, స్త్రీల బలమైన భావాలకు ప్రతీక అని విద్యానికేతన్ కరస్పాండెంట్ బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలో గల విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ పండుగ సమయంలో వచ్చే తంగేడు, చామంతి, గుమ్మడి, సీతజడలు తదితర తీరొక్క పూలతో పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు బతుకమ్మను ఎంతో అందంగా అలంకరణ ప్రాయంగా పేర్చి ఆట పాటలతో ఆడి పాడారు. పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యానికేతన్ ప్రిన్సిపాల్ సుజారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా మహిళలకు చీరెలు అందజేత

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గంగారం గ్రామంలో నీలాల మల్లమ్మ స్మారకర్థం చీరెలు పంపిణీ చేశారు. పోచమ్మ వాడకు చెందిన 25 మంది మహిళలకు దసరా కానుకగా మాజీ వార్డు సభ్యురాలు నీలాల వసంత నరేష్ ఆధ్వర్యంలో చీరెలు అందజేశారు.రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలాల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకం రాకేష్, నాయకులు కనకం రాకేష్, శనిగరం రవి, తోటపల్లి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## 69వ ఎస్‌జిఎఫ్ఐ జోనల్ స్థాయి క్రీడలు

**-విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం**

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



69వ ఎస్‌జిఎఫ్ఐ జోనల్ స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో టోర్నమెంట్‌ను శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ స్కూల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ హెచ్ రాజేందర్, ఆదర్శ కరస్పాండెంట్ కరుణాకర్, సాయి హాస్పిటల్ బండి శ్రీనివాస్, జెడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ హెచ్ఎం సోమలింగం, జోనల్ గురుసింగ కన్వీనర్ విజయలక్ష్మి ్మ, మండల కన్వీనర్ రాధ, కో-కన్వీనర్ మంతెన శ్రీనివాస్, పిడి, పిఈటీలు రమేష్ , శ్రీవిద్య, గౌతమి, మజీమ, వీరన్న, శ్రీధర్, మహేందర్, కార్తీక్, వెంకటేష్, తిరు పతి, మహేందర్, సరస్వతి, యోగానంద, సతీష్, రాంబాబు, వికాస్ వివిధ పాఠశాలల పీటీ, పీడిలు పాల్గొని బహుమతి ప్రధాన చేయడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

మల్హర్‌రావు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పంతకాని వెంకటి, రుద్రవేణి రాజయ్య కుటుంబాలను శుక్రవారం మంథని మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధుకర్ పరామర్శించారు. పంతకాని వెంకటి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పుట్ట మధు మనోధైర్యంతో ఉండాలని, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి , మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, ఎడ్లపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకట్ రాజు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినేని సుమన్, మాజీ ఉప సర్పంచ్‌లు రాజేశ్వర్ రావు, ఇండ్ల మహేందర్, మాజీ వార్డు సభ్యులు అక్కినేని శ్రీనివాస్, గుర్రం మల్లేష్, నాయకులు తోకల సమ్మయ్య, మంథని బుచ్చయ్య, అక్కినేని లక్ష్మయ్య, చేనవేని తిరుపతి, పంతకాని సురేష్, బయ్యా పోతరాజు, తోట రాజయ్య, గంధము రవి, శ్రీధర్, శివ సారయ్య, కుక్కల రాజబాబు, బోడ సది, చంటి దేవేందర్, పంతకాని దేవేందర్, తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని ఈ రోజు నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే కుమార స్వామి ఆధ్వర్యంలో చెక్కు పంపిణీ చేశారు. చెన్నారావుపేట మండలం కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేసారు. మండల కేంద్రానికి చెందిన చీరబోయిన గణేష్ ఆనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 14 వేల రూపాయల చెక్కుని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుగులోతు ఈర్యా నాయక్, మాజీ సర్పంచ్ మేకల నర్సయ్య, నాయకులు బొంత శ్రీను, కుండే కుమార స్వామి, మెంతుల రమేష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్, ఎల్లగౌడ్, బాబు, తోట రాము, చేవ్వ బక్కన్న, చంద్రమోళి, కొమురయ్య, జేపాల్ రెడ్డి, గుంజే రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పులి దేవేందర్ ముదిరాజ్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు చిరబోయిన రాజు ముదిరాజ్ విద్యుత్ షాక్ తగిలి ప్రమాదవశాత్తు మృతిచెందడంతో శుక్రవారం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమార్ ముదిరాజ్ , డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్, చెన్నారావుపేట మండల మెపా నాయకులు పూల మాలలు వేసి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెపా డివిజన్ గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమార్, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ,గౌరవబోయిన ముకేశ్ ,చెన్నారావుపేట కుల పెద్దమనుషులుపాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శ్రమదానం

నల్లబెల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని కన్నరావుపేట ప్రధాన రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కల తో పాటు భారీ వృక్షాలు అడ్డంగా ఉండడంతో వాటిని స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు శ్రమదానంతో తొలగించారు. ఈ రాధా గారికి ఇరువైపులా వృక్షాల కొమ్మలు దారి గుండా వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారడంతో ఆ భారీ వృక్షాల చెట్ల కొమ్మలను తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి డోజర్ ద్వారా చదురు చేసినట్లు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శ్రమదానంతో గ్రామానికి వచ్చే ప్రధాన రహదారిని అందంగా తీర్చి దగ్గర యూత్ సభ్యులను గ్రామస్తుల అభినందించారు. సభ్యులు తండ సంపత్ రాజు రాంబాబు సనప బద్రి రాజేందర్ కొండా రాంబాబు పులి అన్వేష్ పల్నాటి మూర్తి గువ్వా సోమశేఖర్ సతీష్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్ స్కీమ్‌పై ఓరియంటేషన్ ప్రోగ్రాం

నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త




ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో నేషనల్ సర్వీస్ స్కీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో నమోదు చేసుకోవడం ద్వారా సమాజం పై అవగాహన ఏర్పడి సమాజసేవలో భాగమవుతారని ఈ కాలంలో ఏది ఆశించకుండా సేవ చేయడం చాలా కష్టమైన పని అని,ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఏచిన్న పని కూడా సాధ్యం కానీ ఈ రోజులలో సేవే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటరీ అందరికీ శుభకాంక్షలు తెలియజేస్తూ సేవలో ముందుకు సాగాలని తల్లిదండ్రుల పేర్లను కళాశాల పేరును ముందుండి నడిపియాలని కోరుకున్నారు. ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావం విద్యార్థులలో ఇముడుతుందని మంచితనం, మానవత్వంతోపాటు ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పథకాలను సాధించవచ్చు అని ఎన్ఎస్ఎస్ జాతీయస్థాయి శిబిరాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలలో కూడా ప్రత్యేక కోటా సీట్లు ఉంటాయని కావున విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ఎన్ఎస్ఎస్ లో ముందున్న విషయాన్ని తెలియజేస్తూ గత సంవత్సరం సాధించిన విజయాలను నిర్వహించిన ప్రోగ్రామ్స్ ని ప్రోగ్రాం రిపోర్ట్ లను విశదీకరిస్తూ రాబోయే రోజులలో చేసే ప్రోగ్రాం ప్రణాళికలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య, అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ రాజీరు, శ్రీమతి గ్లోరీ, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

## స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి

**-గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నల్లబెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ పిలుపు మేరకు శుక్రవారం నల్లబెల్లి మండలం 75 వ బూత్ లో మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రాణా ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పిచ్చి మొక్కలను తొలగించి,చీపురు పట్టి శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన సూచించారు.ప్రజలందరూ స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగస్వాములవ్వండి పిలుపునిచ్చారు.అనంతరం మాట్లాడుతూ ప్రధాని మోడీభారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ – సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు – ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, భూక్యా మైభూ,కోశాధికారి మురికి మనోహర్, కార్యదర్శి మర్రి నాగరాజు,యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి,ఓరుగంటి రాజు, ములుక రాజేష్,ఓదెల అశోక్,సమ్మయ్య, క్రాంతికుమార్, నాగపూరి సాగర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిన మండల నాయకులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల్ నుండి డాక్టర్ ఉదయ్ సింగ్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ లంబాడీల ఆత్మగౌరవ సభకు శుక్రవారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సేవలల్ సేన జిల్లా నాయకులు మూడురమేష్, మండల అధ్యక్షులు గుగులోతు రాజేందర్ రాజు నాయక్, విజేందర్ భుక్య రాజు, మూడు లక్ష్మణ్, రమేష్, నరేష్, బికు, మంజు తదితర ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పాలన సౌలభ్యం కోసమే గ్రామ సచివలయాలు

**-ఎమెల్యే దొంతి**

ఖానాపురం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



గ్రామాల్లో గ్రామ పరిపాలన గ్రామాల సమస్యల పరిష్కారాల కోసం గ్రామస్తులందరు ఒక చోట కూర్చొని మాట్లాడుకునేందుకే గ్రామ సచివలయాలను నిర్మించడం జరిగిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అయోధ్యనగర్, చిలుకమ్మనగర్, మనుబోతులగడ్డ, రాగంపేట గ్రామాలలో నూతనగ్రామ పంచాయతీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట అభివృద్ధికి గాను ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద 15 కోట్ల నిధులు మంజూరి అయ్యాయని ఈ నిధులతో గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. యూరియా పోయిన సంవత్సరం ఖరీఫ్ కంటే ఈ సంవత్సరం యూరియా అధిక మొత్తంలో ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. రబి నాటికి యూరియా కొరత లేకుండా చూస్తామని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఆర్థికంగా ఎక్కువ డబ్బులు పెట్టవద్దని సాధ్యమైనంతలో తక్కువ ఖర్చుతోనే ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మూర్కెట్ కమిటి ఏఎంసి చైర్మన్ పాల్వాయి శ్రీను, టిపిసిసి జిల్లా అధ్యక్షులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు వేములపల్లి వెంకటప్రసాద్, పరుచూరి సుబ్బారావుతో పాటు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లెర్నింగ్ ట్రీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్19,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక లెర్నింగ్ ట్రీ స్కూల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వివిధ రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ సాధన రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో పిల్లల్లో సాంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయన్నారు.



# నరసింహమూర్తి అక్రమాలను రెడ్ బుక్ లో పెట్టాలి

**కలెక్టర్ కు క్షమాపణ చెప్పాలని చిడెం.మోహన్ రావు డిమాండ్.**

**దగాపడ్డ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇప్పించడం కలెక్టర్ చేసిన తప్పా...?**

**అమాయక రైతులను విత్తనోత్పత్తితో మోసం చేసిన చరిత్ర నీది.**

**దమ్ముంటే స్థానిక సంస్థల్లో గెలిచి చూపించు..**



**వెంకటాపురం ప్రభాత వార్త,** మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించిన జిల్లా కలెక్టర్ పై కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నరసింహమూర్తి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చిడెం మోహన్ రావు తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ సమక్షంలో నరసింహమూర్తి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ని పింక్ బుక్ లో పెట్టాలని అనడం సబబు కాదన్నారు. ఈ సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో ని ఆర్అండ్ బి అతిధి గృహంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో వేలాది రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి అప్పులపాలు చేసిన నరసింహమూర్తి అక్రమంగా నకిలీ మొక్కజొన్న విత్తనాల వ్యాపారం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుడుగా ముసుగు వేసుకుని రైతుల జీవితాలతో రాజకీయం చేస్తున్నాడని అన్నారు. మొక్కజొన్న రైతుల జీవితాలతో చెలగాటమాడి అక్రమంగా సంపాదించిన కోట్ల రూపాయల యావదాస్తిని బిఆర్ఎస్ పార్టీకి రాసిస్తాను అనడం తన అక్రమాలను బహిర్గతం చేసిందన్నారు. ఈ ప్రాంతానికి నరసింహమూర్తి వలస వచ్చినప్పుడు తన వెంట పెట్టకు వచ్చిన ఆస్తి ఎంత, ప్రస్తుతం తను అనుభవిస్తున్న ఆస్తి ఎంత, ఏజెన్సీ ప్రాంతంలో ఇంత ఆస్తి ఏ విధంగా సంపాదించగలిగాడు, వారి కుటుంబ సభ్యులపై ఉన్న వ్యవసాయ భూములు వారికి ఏ విధంగా సంక్రమించాయి అనే అంశంపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. నరసింహమూర్తిఅక్రమంగా సంపాదించిన విధానంను రెడ్ బుక్ లో పెట్టాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తూ కలెక్టర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మోహన్ రావు అన్నారు. వెంకటాపురం, వాజేడు, కన్నాయి గూడ్నె మండలాలకు చెందిన మొక్కజొన్న రైతులకు నాలుగు కోట్ల రూపాయలు ఇప్పించిన జిల్లా కలెక్టర్ ని అభినందించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, రెడ్ బుక్ పెట్టె పరిస్థితి వస్తే రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకుల పేర్లన్ని ఉంటాయని తెలిపారు. అహంభావంతో మాట్లాడి స్థాయి దిగజార్చుకోకూడదన్నారు. పద్ధతి మార్చుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మన్యం సునీల్, బాలసాని వేణు, వాజేడు మండల జటీపీటీసీ పుష్పలత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెం సాయి ఇతర నాయకులు ఉన్నారు.

# ఓపెన్ ఎస్ఎస్ సి,ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లకు పూర్తి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

సెప్టెంబర్ నెల 22 వ తేది నుండి 28 తేది వరకు జిల్లాలో జరిగే ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన కార్యాలయం నుండి విద్యాశాఖ, సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మాడల్ స్కూల్ బండారుపల్లిలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతికి సంబంధించి సెంటర్ నందు 60 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి సెంటర్ నందు 106 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసు కోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, పోలీసు శాఖ నుండి ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, తపాలా శాఖ నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎదిర పీహెచ్సీలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం.

**వెంకటాపురం ప్రభాత వార్త,**

ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున స్వస్థ్ నారి స్వశక్తిపరివార్ అభియాన్ కార్యక్రమం భాగంగా మహిళలకు సంబంధించిన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ చేయడం జరిగింది. చిన్నపిల్లల వైద్య నిపుణులుఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయటం చేశారు. ఆలబాక నుండి ఎదిర గ్రామపంచాయతీ సిబ్బందికి స్వచ్ఛత హీ సేవ, స్వేఛ్చ ఉత్సవం భాగంగా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతికుమార్, ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. పరీక్షించినవారు మాత శిశువు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్, గ్రామపంచాయతీ సెక్రటరీ శృతి, పంచాయతీ సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదిర తీసుకొని రావటం జరిగిందిఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటూరినాగారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కోరం కాంత్ కుమార్, వైద్య శిబిరానికి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ, మాతా శిశువు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్, ఎం ఎల్ హెచ్పి పి మనోహర్ .పి హెచ్ ఎన్. ఏకలక్ష్మి, హెచ్ ఇ ఓ .కోటిరెడ్డి .హెచ్ వి .రామలక్ష్మి, సూపర్వైజర్స్ వెంకటేశ్వరావు ఏఎన్ఎం. హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు.

**వెంకటాపురం, ప్రభాత వార్త.**



వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహం వద్ద ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పిఎసిఎస్ చైర్మన్ చిడెం.మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శివ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయి, కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని.వేణు, రంగయ్య నాయుడు, ప్రసాదు, మురళి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు సీతాదేవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి.

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ విసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపం ఇండెంట్ సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన పోషణ మాసం

**3 రోజుల పాటు పోషకాహారంపై అవగాహన.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** పోషణ మాసాన్ని పురస్కరించుకొని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన భవన్ లో 3 రోజుల పాటు నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ విజయ వంతంగా ముగిసినట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని తెలిపారు. మంత్రి సీతక్క చేతుల మీదుగా కలెక్టర్ దివాకర టిఎస్ సమక్షంలో 17వ తేదీన ప్రారంభమైన ఫోటో ఎగ్జిబిషన్ లో భాగంగా పోషకాహారం విశిష్టతను తెలిపే ప్రత్యేక ఫోమ్ బోర్డ్ ప్రదర్శనతో పాటుగా సెల్ఫీ బూత్, 360!! కెమెరా సెల్ఫీ విచ్చేసిన వారిని ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి సీతక్క స్వయంగా 360!! వీడియో సెల్ఫీ తీసుకోవడంతో పాటుగా వినూత్నంగా ఏర్పాటు చేశారని నిర్వహకులు శ్రీధర్ సూరునేని అభినందించారు. పోషకాహారం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మొలకెత్తిన విత్తనాలు (స్ప్రౌట్స్) రాగి జావ ను పేపర్ ప్లేట్లలో, పేపర్ గ్లాసులలో అందించడం వినూత్నమైన నిర్ణయమని ప్రశంసించారు. సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు సైతం ఈ సందర్భంగా చేపట్టారు. 3 రోజుల పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రజలు అందించిన సహాయ సహకారాల వల్ల కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు పేర్కొంటూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మదనపల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి ములుగు ఎంఈఓ తిరుపతి**

**ములుగు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** ములుగు మండలం మదనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి ఆధ్వర్యంలో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు స్కూలు బ్యాగులు, లైబ్రరీ పుస్తకాలు, సోలార్ లైట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి మాట్లాడుతూ నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. విద్యార్థులు వారు అందించిన చేయూతను సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సంస్థ యొక్క ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే..కుటుంబ సౌభాగ్యం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గోపాల్ రావు**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మహిళల ఆరోగ్యమే.. కుటుంబ ఆరోగ్యమని, ఇంటింటి ఆరోగ్యమే సమాజ శ్రేయస్సు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గోపాల్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గోపాల్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టర్లతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి వచ్చే మహిళా రిజిస్ట్రేషన్ రిజిస్టర్ ను పరిశీలించి, ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న మహిళ ఆరోగ్య సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన మహిళలు మరియు కిశోర బాలికలను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.గోపాల్ రావు మాట్లాడుతూ.. గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న మహిళా ఆరోగ్య శిబిరాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొని, దానికి సంబంధించిన మందులతో పాటు మంచి పోషకా హారాన్ని తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, బీపీ, షుగర్ మందులను రెగ్యులర్ గా వాడాలని తెలిపారు. అనంతరం గైనకాలజిస్ట్ డా.విద్యా రాణి మాట్లాడుతూ.. ఎక్కువ మంది మహిళలు తెల్ల బట్ట సమస్య, రక్తహీనతతో బాధపడుతున్నారని, ఇటువంటి సమస్యకు తొందరగా మందులు వాడినట్లయితే నయమవుతుందని, లేనియెడల అది గర్భసంచి క్యాన్సర్ కు దారితీస్తుందని, రక్తహీనతకు ఆకుకూరలు ఎక్కువగా తీసుకో వాలని, దానితో పాటు ఐరన్ ఫోలిక్ మాత్రలు రెగ్యులర్ గా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 359 మందికి వైద్య పరీక్షలు నిర్వహించా మని, సమస్యలున్న వారికి మందుల పంపిణీ చేశామని, ఈ నెల 23వ తేదీన మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మళ్లీ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలోని మహిళలందరూ వచ్చి వారి ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డా.శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా.రిషిత, డా.స్పందన, ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డా.శ్రీనివాస్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ నవీన్, సూపర్వైజర్ పుష్పకుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్, ఆశాలు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## మాకు యూరియా ఇప్పించండి సారూ..

**ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతుల వేడుకోలు**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మా గ్రామ రైతులకు యూరియా ఇప్పించండి సారూ అంటూ.. రైతులు అధికారులను వేడుకున్న ఘటన వెంకటాపూర్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతులు సుమారు 150 మంది శుక్రవారం తెల్లవారుజామున నర్సాపూర్ పీఏసీఎస్ సొసైటీకి యూరియా బస్తాల కోసం ములుగు జిల్లాను దాటుకొని తెల్లవారుజామున 3 గంటలకు 20 కిలోమీటర్లు ప్రయాణించి సొసైటీకి చేరుకొని యూరియా కోసం క్యూలైన్ లో వేచి చూసిన వారికి యూరియా అందల్లేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి నర్సాపూర్ పీఏసీఎస్ సొసైటీకి సుమారు 20 కిలోమీటర్ల దూరం ఉందని, తెల్లవారుజామున 3 గంటలకు యూరియా కోసం వాహనాలపై వచ్చే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నామని, అంత దూరం నుండి రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో సుమారు 1500 ఎకరాలలో పంట సాగు చేస్తుంటే తమ గ్రామానికి 100 యూరియా బస్తాలు ఎలా సరిపోతాయని అధికారులను ప్రశ్నించారు. తమ గ్రామానికి ఒక యూరియా లోడ్ పంపించాలని అధికారులను కోరారు. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతులకు యూరియా బస్తాలను వారి గ్రామంలోనే అందించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,యువకులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిఒకు వినతి పత్రం అందజేత**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 19:** గిరిజన ఆశ్రమ పాఠశాల ల హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగాటి రవితేజ డిమాండ్ చేశారు .భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో నీ ఎస్సీ బాయ్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో నిరసన కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా రవితేజ హాజరై మాట్లాడుతూ గత పది రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా ఆశ్రమ గిరిజన పాఠశాల హాస్టల్ లో విద్యార్థులకు వంట చేయడానికి వర్కర్స్ లేనటువంటి పరిస్థితి నెలకొని ఉందని, విద్యార్థులే వంట వండుకోవడం, అక్కడున్న వార్డెన్లు ప్రధానో పాధ్యాయులు ఏం చేస్తున్నారు అనిప్రశ్నించారు .వర్కర్స్ సమ్మెలో అన్నారనీ ,ఇప్పటికే విద్యార్థులకు మెనూ ప్రకారంగా మెస్ బిల్లులు విడుదల కాక విద్యార్థులు ఆహారం తినలేక ఇబ్బంది పడుతున్నారనీ ,సమయానికి చదువులకు క్లాసులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనం పెట్టాలని అక్కడున్న వార్డెన్లు ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పిఒ చిత్రమిశ్రా కువినతి పత్రం అందజేశారు . హాస్టల్ వర్కర్ల సమ్మెకు ఎస్ఎఫ్ఐసంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఈసందర్భంగాఆయనఅన్నారుఈకార్యక్రమలోమండల నాయకులు వంశీ అరవింద్ శ్రావణ్ సంతోష్ నర్సింగరావు డివైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లాజర్ 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే డి.ఎన్.ఆర్ ట్రస్ట్ లక్ష్యం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 19:** ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే డి.ఎన్.ఆర్. ట్రస్ట్ లక్ష్యం అని వ్యవస్థాపక అధ్యక్షులు దొడ్డ ప్రతాపరెడ్డి అన్నారు. ఏటూరు నాగారం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలలో గణితం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పుస్తకాల పంపిణీ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి శ్రీ కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డి.ఎన్.ఆర్. ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ దొడ్డ ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాథమిక గణితంలోని క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకోవడానికి, వారిలో కనీస సామర్థ్యాలను పెంపొందించడానికి వీలుగా ప్రత్యేకంగా రూపొందించిన వర్క్‌బుక్స్‌ను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి విలువైన సమాచారాన్ని పొందుపరిచిన పుస్తకాలను కూడా విద్యార్థులకు అందించామన్నారు. విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని, సమాజాన్ని మార్చవచ్చని ఆయన ఉద్ఘాటించారు. చదువులో ముందున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ ట్రస్ట్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ఇటీవల హైదరాబాద్‌లోని ఎస్సీ ఈఆర్టీ తెలంగాణలో జరిగిన సైన్స్ సెమినార్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ముక్కెర యశ్వంత్‌కు ప్రతాపరెడ్డి రూ.1,116 నగదు బహుమతిని అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక :



**ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 19 :** స్థానిక ఐ టి డి ఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరం ప్రభాకర్ అధ్యక్షతన శుక్రవారం ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు . గౌరవ అధ్యక్షులు : కాక భాస్కర్అధ్యక్షులు : ఆలూరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి : చింత కుంట మైనర్ బాబుఉపాధ్యక్షులు : పెనక కృష్ణమూర్తి, ఆర్క క్రిష్ణ మహిళ ఉపాధ్యక్షులు : కొముురం అనసూర్య, చేల నాగమణి కార్యదర్శులు : పున్నం రమేష్, బోడెబోయిన భరత్.సాంస్కృతిక కార్యదర్శులు : కుర్సం రవి, పెనక ప్రభాకర్, గుమ్మడి కళ్యాణ్, పొడెం జీవన్, కల్తి నీలమ్మ, ఈ్నస విశ్వనాథం, కోశాధికారి : కోర్నిబెల్లి శ్రీకాంత్, మద్దెల గౌతమ్, రేగా సాయి ప్రమోద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు : కంట్నె లక్ష్మీ నారాయణ, ఈక కిరణ్ కుమార్, కొమరం సువర్ణ, కంట్నె సంతోష్ ,..కార్యవర్గ సభ్యులు : కాక సమ్మక్క, మొట్లపల్లి నర్సింహులు, కేత రమేష్, ఈ్నస అనసూర్య, పిరిళ్ల అచ్చమ్మ, సిద్దబోయిన నిర్మల, ఎట్టి శాంత, ఊ రపెద్ది మల్లేష్, కొమరం ప్రశాంత్, యాలం మూర్తి, ఆలం శ్రీను, బండ రవీందర్, గొంది నారాయణ, పెనక సమ్మయ్య, కుంజ మధు, రెడ్డి రాము, వ్యున్నల సమ్మక్క, గొంది లక్ష్మీ, కొరగట్ల సరోజన, దబ్బకట్ల రాజ్ కుమార్, తమ్మల్ల విష్ణు, గండేపల్లి లక్ష్మీ నారాయణ, గంట లక్ష్మణ్, పాయం మాణిక్యం, ముఖ్య సలహాదారులు : కుంజ వాణి జీసీసీ డీఎం. డాక్టర్ కోరం క్రాంతి కుమార్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ,కోడి రవీందర్ ఎస్ సి ఎం ఓ, పెనక సుగుణ జి సి డి ఓ ,పోదెం క్రిష్ణ ప్రసాద్, మంకిడి భూచ్చయ్య, ఆలం శ్యామలత , కొమరం ప్రభాకర్ పెసా కోఆర్డినేటర్ ,యాప లక్ష్మయ్య, కుర్సం వీరాస్వామి, ఆలం కిశోర్ తదితరులను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ,ఆదివాసీల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## మంగపేట మండల ఇంచార్జ్ నూతన ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరించిన పొద్దిళ్ళ శ్రీనివాస్ని శాలువా తో సన్మానం.

**మంగపేట సెప్టెంబర్19 ప్రభాతవార్త,**మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు,ఈరోజు మంగపేట మండలం లోని గతం లో ఎంపీడీఓ గా పనిచేసిన బద్రు నాయక్ పదోన్నతితో బదిలీ అవ్వగా ఇంచార్జ్ ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎంపీవో పొద్దిళ్ల శ్రీనివాస్ కి శాలువా తో సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుల్లా, యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు జంగం భాను చందర్, ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం,మండల సీనియర్ నాయకులు..బసరికాని హరికృష్ణ, ఎడ్ల నరేష్, పల్లె శోభన్, ఏంపల్లి విరస్వామి,మద్దెల ప్రవీణ్, మెడిద సతీష్, కస్పా ముకుందాం, బూర్గుల సతీష్, మూగల చంటి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండించండి

**ఎలాంటి కార్యక్రమాలు లేకుండా అర్ధరాత్రి అరెస్టులా**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

సెప్టెంబర్ 19 ప్రభాతవార్త హన్మకొండ టౌన్



శుక్రవారం తెల్లవారుజాము నుండి అంగన్వాడి టీచర్లను, హెల్పర్స్ ను హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని



సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని అంగన్వాడి యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ !! హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లాలో గాని, రాష్ట్రంలో గాని ఎలాంటి కార్యక్రమాలను ఈరోజు చేపట్టలేదు. ఇంటలిజెన్స్, నిఘా, పోలీసుల తప్పుడు సమాచారంతో జిల్లా వ్యాప్తంగా ఉదయం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు పరకాల, శాయంపేట, ధర్మసాగర్, హసన్పర్తి, ఐనవోలు, ఆత్మకూరు మండలాలలో అంగన్వాడి ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేస్తున్నారు, ఇది సరైనది కాదు. పోలీసులు పక్కా సమాచారం తెలుసుకొని అరెస్టు చేస్తే బాగుంటుంది. ఒక పక్కన రాష్ట్రంలో ప్రజా పాలన, ఫ్రెండ్లీ పోలీస్ అంటూనే, మహిళా సాధికారత పేరుతో మహిళలని చూడకుండా ఇబ్బందులకు గురిచేస్తూ, బలవంతంగా ఒత్తిడి చేసి అరెస్టు చేయడం ఏ రకమైన ప్రజా పాలన అవుతుం ది...?? ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం ఆలోచించాలి. సిఐటియు ఆందోళనలు పోరాటాలు చేసిన సందర్భంగా పోలీస్ అనుమతులు తీసుకొని, సరైన సమాచారం ఇచ్చి అనేక సంవత్సరాలుగా సిఐటియు శాంతియుత పద్ధతిలో ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నాం. కానీ ఈ మధ్యకాలంలో ఇలాంటి అర్ధరాత్రి అరెస్టులు, బలవంతపు అరెస్టులు మేము చూడలేదు, కాబట్టి పోలీసు ఉన్నత అధికారులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాల్సిందిగా సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది..

# కాజీపేట ఆర్ఓబి పనుల పర్యవేక్షణలో ఎమ్మెల్యే నాయిని

సెప్టెంబర్19 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

రెండో వంతెన నిర్మాణ పనులకు వేగం చేకూర్చాలని అధికారులకు సూచన. పాత వంతెనకు 59 లక్షల రూపాయల నిధుల మంజూరు. మరమ్మత్తు పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యేకాజీపేటలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఒబి) పనులు వేగంగా సాగుతున్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జరుగుతున్న ఈ నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, నాయిని. రాజేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాజీపేట ఆర్ఒబి కింద ఇప్పటికే మొదటి వంతెన పనులు పూర్తికాగా, రెండో



వంతెన నిర్మాణం కొంతమేర పురోగమించిందని తెలిపారు. రైల్వే అధికార్ల సూచనల మేరకు ఇనుప వంతెన నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించేందుకు, ట్రాఫిక్‌ను తగ్గించేందుకు రెండో వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం జరుగకుండా చూడాలని, అనవసరమైన జాప్యాలను నివారించాలన్నారు. ఇదిలా ఉండగా, పాత వంతెన మరమ్మత్తు పనుల నిమిత్తం ప్రభుత్వం రూ. 59 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని, వంతెనను వ ు రి ం త ్ సురక్షి తంగా, వినియోగయోగ్యంగా మార్చాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలు, సాంకేతిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాత వంతెన వద్ద మరమ్మత్తు పనుల స్థితిగతులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పని చేయాలని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర కీలకం

**ప్రొఫెసర్ కోలా ఆనంద కిషోర్ ఎన్ఐటి వరంగల్**

ధర్మసాగర్ సెప్టెంబర్19 (ప్రభాతవార్త):



పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా ఏడవ రోజు ఉదయం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే పి శ్రీదేవి యోగా ప్రాణాయామం చేయించారు. మహర్షి మహేష్ యోగి భావాతీత ధ్యానాన్ని పి రమేష్ గురు చేయించారు. తదనంతరం వాలంటీర్లు ఉనికిచర్ల గ్రామంలో సర్వే నిర్వహించారు. 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగిన ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు సమావేశానికి అధ్యక్షత వహించిన లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి ప్రిన్సిపల్ పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ మాట్లాడుతూ వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు ద్వారా సమస్య పరిష్కార నైపుణ్యం అలవర్చుకుంటారని ఈ క్యాంప్ వాలంటీర్ల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కోల ఆనంద కిషోర్ ఎన్ఐటి వరంగల్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి తరగతి గదిలో రూపు దిద్దుకుంటుందని దీనిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర కీలకమని వారు అంకితభావంతో పనిచేయాలని కష్టాల్లో ఉన్న వ్యక్తులను చూసి స్పందించాలని అప్పుడే సహాయం చేసే గుణం అలవడుతుందని అన్నారు. అనంతరం వాలంటీర్లు స్కిట్ సాంస్క ృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఇ కవిత రామా రత్నమాల డా వి మమత వైస్ ప్రిన్సిపల్ డా జి సుహాసిని డా సురేష్ బాబు పిడి సుజాత రిటైర్డ్ ప్రిన్సిపల్ ఏ విజయ్ కుమార్ ప్రసాద రావు కుమార స్వామి దేవేందర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కర్ర.హరీష్ రెడ్డి

సెప్టెంబర్19 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)



45వ డివిజన్ కడిపికొండ ఇందిరమ్మ కమిటీ మెంబర్ పైడిపాల. శ్రీనివాస్ తాత భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర. హరీష్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్. వర్ధన్నపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బస్కె ప్రణయ్. కాజిపేట్ మండల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భోగి కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణ ఆరోగ్యకేంద్రాలు సంర్థవంతమైన సేవలు వైద్య అందించాలి

**సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్**

సెప్టెంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

జిల్లాలోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వయోవృద్ధులకు, మహిళలకు సీజనల్ వ్యాధులు, ప్రథమ చికిత్స, మరియు ఇమ్యునైజేషన్ మాతా శిశు సంరక్షణ వంటి కనీస వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి తేరాల యుగంధర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కోరారు. శుక్రవారం వారు డాక్టర్ అప్పయ్య హనుమకొండ డి.ఎం.హెచ్.ఒ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. చాలాచోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంగానీ, ల్యాబ్ వసతి వంటివి లేకపోవడంవల్ల వయోవృద్ధులకు, స్థానికులకు పూర్తిస్థాయిలో వైద్య సదుపాయం అందడంలేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ వైద్యసేవలు అందించడం, పాఠశాలల్లో, హాస్టళ్లలో పిల్లలకు వైద్యచికిత్స అందించడం, అలాగే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, యుతీయువకులకు, వయోవృద్ధులకు వారాంతం ఒక్కొక్క రోజులో ఒక్కొక్క విధమైన ప్రత్యేక కార్యక్రమాని చేపట్టే షెడ్యూల్ ను అమలు పరచాలని అన్నారు. జిల్లాలోని 17 గ్రామీణ, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు 3 బస్తీ దవఖానాలు ఒకటి వెల్నెస్ సెంటర్ లు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాలలో వయోవృద్ధులకు, మహిలలలుకు ముఖ్యంగా గ్రామీణ ప్రజానీకానికి తగు విధంగా వైద్యసేవలందించగలిగితే అనేకమందికి ప్రైవేటు ఆసుపత్రులకు పోయి అత్యధిక ఖర్చులను భరించేపరిస్తితి రాదని వారికి సమయాభావం ఆర్థిక పరిస్తితి , మంచినీటి కొరత, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని వైద్యశాలల సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ప్రోత్సహిస్తూ గ్రామీణ, పట్టణ ప్రజానీకానికి ముఖ్యంగా పేదలకు తగు వైద్యసేవలు అందేలాచూడాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య ధికారి డాక్టర్ అప్పయ్య ని కలిసిన వారిలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ హనుమకొండ జిల్లా కార్యదర్శి తేరాల యుగంధర్, కార్యవర్గ సభ్యులు తాడూరి లక్షి ్మనారాయణ, లక్షీ ్మకాంతారావు, శంకరయ్య తదితరులు ఉన్నారు.



# సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ కు ప్రణాళిక లు సిద్ధం చేయండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఆస్కీ ప్రతినిధులతో సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ పై సమీక్ష**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ నగర వ్యాప్తం గా సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ కు ప్రణాళిక లు సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ చట్టం 2016 ప్రకారం ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా నగరం లోని గృహ వాసులు ప్రతి 3 సం.లకు ఒకసారి ఖచ్చితం గా సెప్టిక్ ట్యాంక్ ను శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అనుగుణం గా బల్దియా పరిధి లోని అమ్మవారి పేట లో 150 కే ఎల్ డి సామర్థం తో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ ఎస్ టి పి) ను ఏర్పాటు చేయడం జరిగిందని కావున అందుకు అనుగుణం గా ఆస్కీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఆస్కీ ప్రతినిధులు డా.రాజమోహన్ రెడ్డి అవినాష్ ,ప్రో.స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మిత్రుడి గుర్తుగా పుస్తకాల పంపిణీ

భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



ముల్కనూర్ లో మిత్రుడి గుర్తుగా పుస్తకాల పంపిణీ చేశారు. గురువారం రోజున ముల్కనూర్ ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఈరేళ్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు స్నేహితుల చేతుల మీదుగా అందజేశారు. జాలి ప్రమోద్ రెడ్డి, భూపతి శ్రీకాంత్, గోలి రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 69వ వార్షిక మహాసభ

**రైతు ఆర్థిక అభివృద్ధి ధ్యేయం**

**వార్షికమహాసభకు ఐదువేల సభ్యులు హాజరు**

**మాజీ ఎమ్మెల్యే అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి**



భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా సంఘం పనిచేస్తుందని అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ముల్కనూర్ సహకార సహకార సంఘం ప్రాంగణంలో 69 వ వార్షిక మహాసభ సందర్భంగా ఐదువేలకు పైగా సభ్యులు హాజరు కాగా అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు అలిగిరెడ్డి కాశీ విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గొల్లపల్లి రాజమోళి వార్షిక నివేదిక వినిపించిన అనంతరం అధ్యక్షులు రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ 47 కోట్ల వ్యాపారం ఈ సంవత్సరం చేసి ఏడు కోట్ల 18 లక్షల లాభాలు ఆర్జించిందని అన్నారు. సహకార సంఘంలో 7500 మంది రైతులకు పంట రుణాల కింద 282 కోట్ల రూపాయలను పంట రుణాలుగా సహకారం అందించడం జరిగిందని పేర్కొన్నారు. సంఘం యొక్క లాభాలను బోనస్ రూపంలో 3 కోట్ల 75 లక్షలు విజయదశమి పండుగ సందర్భంగా అందించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన సన్న రకాలకు 200, దొడ్డు రకాలకు వంద రూపాయలు, పత్తికి 300 రూపాయలు సంఘం ద్వారా బోనస్ అందించడం జరుగుతుందన్నారు. సంఘంలోని రైతులకు దహన సంస్కాల కింద 33 లక్షలు, రుణమాఫీ 163 మంది రైతులకు కోటి 25 లక్షల పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతు కుటుంబాల విద్యార్థులకు స్కాలర్షిప్ కింద 123 మంది విద్యార్థులకు 20 లక్షలు, ఏ కే వి ఆర్ పెన్షన్ కింద 700 మందికి 71 లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు. సభ్యుల కంటి శస్త్ర చికిత్స కు 151 మంది కి 10 లక్షలు, పంటపై వచ్చిన లాభాలు రైతులకు మూడు కోట్లు పొదుపులపై వచ్చిన లాభాలు మూడు కోట్ల యాభై లక్షలు వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా 13 కోట్ల రూపాయల లాభాలు వచ్చినట్లు వెల్లడించారు. వడ్డీ రాయితీ కింద కోటి 8 లక్షలు చెల్లింపు చేయడం జరిగిందని రైతులకు దీర్ఘకాలిక అప్పులు 10 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో సహకార సంఘంలోని రైతుల కొరకు సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి రైతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ వార్షికసభలో జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి ఉపాధ్యక్షులు గజ్జి వీరయ్య , సిఐ రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది కార్యవర్గ సభ్యులు, సీనియర్ సభ్యులు, సహకార సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రులకు రండి

**మంత్రి కొండ సురేఖ కు భద్రకాళి ఆలయ ధర్మకర్తల ఆహ్వానం**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



శ్రీ భద్రకాళీ దేవీశరన్నవరాత్ర మహోత్స వాలకు విచ్చేయవలసినదిగా తెలంగాణా రాష్ట్ర ఎండోవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖను శ్రీ భద్రకాళి ఆలయ ధర్మకర్తలు కోరారు. శుక్రవారం హైదరాబాద మంత్రి నివాసంలో దేవాలయ చైర్మన్ డా శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు అనంతుల శ్రీనివాస్, మూగ శ్రీనివాస్ లతో కలిసి కార్యనిర్వహణాధికారి రామల సునీత, భద్రకాళి శేషులతో దేవాలయ సిబ్బంది ఆహ్వాన పత్రికను అందజేసి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## బతుకమ్మ పండుగలో ప్రేరణ సృజనాత్మక విలువలు ఉంటాయి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :

బతుకమ్మ పండుగలో ప్రేరణ, సృజనాత్మక విలువలు ఉంటాయి అని కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు. విశ్వవిద్యాలయ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహచారి ఆధ్వర్యంలో కళాశాలలో ఉద్యోగినులు మరియు విద్యార్థినులు నిర్వహిస్తున్న ముందస్తు బతుకమ్మ ఉత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ పండుగలన్నీ శాస్త్రీయతను కలిగి ఉంటాయన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహ చారి మాట్లాడుతూ ప్రతి పండుగకు తనదైన ప్రత్యేకత ఉంటుంద అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాజు, డాక్టర్ దేవోజి, డాక్టర్ నరేందర్, డాక్టర్ నవీన్, డాక్టర్ నివాస్, డాక్టర్ రమ, డాక్టర్ సరిత, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**- 250మందికి ఉద్యోగ అవకాశాలు**

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :





కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ జితేందర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళలో 16విభాగాల నుండి వివిధ కంపెనీలలో డిగ్రీ, బీటెక్, ఫార్మసీ విద్యార్హతలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఉద్యోగమేళ ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల 100సంవత్సరాలు చరిత్ర కలిగిన కళాశాల అని, పివి నరసింహారావు ఈ కళాశాల విద్యార్థి అని ఆమె అన్నారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ మేళా ద్వారా మన దగ్గరికి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. నిర్మాణ్ సమస్త సీఈవో సందీప్ మాట్లాడుతూ 16కంపెనీల నుండి ప్రతినిధులు ఇక్కడికి వచ్చారని, వారికి అవసరమైన మేరకు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ఈ మెగా ఉద్యోగ మేళలో కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకా శాలు కల్పిస్తు న్నామని, రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలతో ఎంఒయు కుదుర్చుకొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుం దన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, డాక్టర్ వరలక్ష్మీ, డాక్టర్. పి.సరిత, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఏ.సరిత విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా పై రైతులకు అవగాహన

భీమదేవరపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

కొత్తకొండ గ్రామంలో రైతులకు యూరియా వాడకంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. శుక్రవారం రోజున హనుమకొండ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం మండల వ్యవసాయ అధికారి పద్మ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లోని నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా వరి కంది పంటల విత్తృత్పత్తి చేపట్టవలసిన మెలకువలను సేంద్రియ ఎరువుల వాడకంపై యూరియా వాడకాలి తగ్గించాల్సిందిగా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న డాక్టర్ లక్ష ్మణ్ డాక్టర్ భార్గవి డాక్టర్ పద్మజ, విస్తరణాధికారిని సుమలత బొక్కల జంస్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు



# రైతులకు అండగా ప్రభుత్వం..

### - ప్రతీ ఎకరానికి సాగునీరు అందాలి
### - స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతులందరికీ ప్రభుత్వం అండగా ఉందని, నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండుపంటలకు సాగునీరు అందాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్‌లో నీటిపారుదల పనులు, యూరియా పంపిణీలపై జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్ సుధీర్‌లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూనియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. చుక్కనీరు కూడా వృధాకాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంనీరు ఎట్టి పరిస్థితుల్లోనూ వృధాకాకూడదని అధికారులకు సూచించారు. రిజర్వాయర్ల వారీగా సమీక్షిస్తూ ఆయా పరిధిలో చెరువులు కుంటలు నింపాలని ఇప్పటికే వర్షంతో నిండిన చెరువులనీరు వృధాకాకుండా షటర్లు నిర్వహణ చేపట్టాలని తెలిపారు. నీటి నిర్వహణ తప్పనిసరిగా తెలియజేస్తూ నీటి పారుదల ఇంజనీరింగ్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకోని కార్యాచరణ రూపొందించుకోవాలని



పేర్కొన్నారు. జిల్లాలో యూరియా పంపిణీ కై జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను శాసనసభ్యులు కడియంశ్రీహరి అధికారులను ప్రశంసించారు. ఇలాగే 10రోజుల పాటు వ్యవసాయశాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో యూరియా పంపిణీ ప్రశాంతంగా కొనసాగించాలన్నారు. అధికారుల సహకారంతో తన నియోజకవర్గంలో రెండోపంటకు సాగునీరు అందిస్తానని యూరియా కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తేవాలని అధికారులను కోరారు. రాష్ట్రంలోనే జనగామ జిల్లాకు మంచి పేరు తేవాలని అధికారులను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూఅధికారి సుహాసిని, జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్ డి.ఎస్.వెంకన్న, వ్యవసాయ శాఖ అధికారిని అంబికాసోనీ, తహసిల్దార్లు ఇంజనీరింగ్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైద్యసేవలపట్ల వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### - ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

నిరుపేదలకు వైద్య సేవలు అందించడం పట్ల డాక్టర్‌లు బాధ్యతాయుతంగా వ్యవహారించాలని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఓబుల్‌కేశాపాపూర్ పీహెచ్సి ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా డ్యూటీ డాక్టర్‌ల రిజిస్టర్, ఓపీ, ఇన్ పేషంట్ తదితర రిజిస్టర్‌లను పరిశీలించారు. స్వస్థనారీ సశక్తి పరివార్ అభయాన్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం పిహెచ్‌సీలో ప్రముఖ డెంటల్ డాక్టర్‌చే ఎస్పెషాలిటీ రోజు నిర్వహిస్తున్న క్లినిక్‌ని ఇంచార్జ్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్బంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎన్ఎస్‌పీఎ స్పెషాలిటీ ఓపీ సేవలు ప్రతీ గ్రామంలో అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సర్వీసెస్ గురంచి ఓపీ, ఇన్ పేషెంట్స్‌ని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ ని ఎస్ఎన్ఎస్‌పీఎ సేవలు గురంచి గ్రామ ప్రజలకి తెలియజేయాలని సూచించారు. ఇన్ పేషెంట్స్, ఎఎన్‌సీ కేసులతో మాట్లాడి పీహెచ్‌సీలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సి ఆవరణ అంత పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లిఖార్జున రావు, డ్యూటీ డాక్టర్‌లు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యలు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలి

*బచ్చన్నపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :*

పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని సామాజిక కార్యకర్త ఇంజ మనోహర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పోచన్నపేట గ్రామంలో అడుగడుగున అభివృద్ధి అట్టడుగులో ఉందని, దీనికి కారణం నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రెటరీ అని ఆరోపించారు. దీంతో ప్రతీ ఇంటిలో ఒకరికి సీజనల్ వ్యాధులు రావడంతో అతలాకుతలమవుతున్న ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సెక్రటరీ కనీసం వీధులవైపు కన్నెత్తి చూడడంలేదని, దీంతో గ్రామాల్లో ఉండే ప్రధాన సమస్య మురికి కాలువలు, వీధిరోడ్లు, వీధి దీపాలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిదీ గ్రామంలో శూన్యంగా కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని మనోహర్ ఆరోపించారు. వీధి రోడ్లు సుమారు 15 ఫీట్లు ఉండే రోడ్లు పూర్తిగా పిచ్చిమొక్కలతో నిండిపోయి ప్రజలకు రాకపోకలు ఇబ్బందులకు గురవుతున్నా సెక్రటరీ పట్టించుకోవడంలేదని, పల్లెలపై పగబట్టిన పంచాయతీ అధికారులను ఎక్కువ రోజులు ఒకే గ్రామంలో మూల స్తంభంగా పాతుకుపోకుండా వేరే గ్రామాలకు బదిలీ చేయాలని మనోహర్ కోరారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయం

*తరిగొప్పుల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతీకార్యకర్త ముందుకు సాగాలని పార్టీమండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రోజున అన్ని గ్రామశాఖ అధ్యక్షుల ముఖ్య సమావేశం మండలఅధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దాదాపు 5కోట్ల 70లక్షల నిధులతో మండలకేంద్రంలో డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు తదితర అభివృద్ధి జరిగిందని, ఇంకా రానున్న రోజుల్లో మండలకేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి నిధులు మంజూరు చేయించుకోవడం జరుగుతుందని, అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ప్రతీసంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య, ఇరుమళ్ళ సమ్మయ్య, ఏదునూరి నర్సింహులు, జొన్న గోని నర్సింహులు, చిన్న ముత్తి యాదయ్య, దండెం ప్రకాశం, పాకాల బాలయ్య, ముండావర్ దేవేందర్, సభావత్ రవి, భూక్యా భాస్కర్, బానోత్ రమేష్, పాల్గొన్నారు.




## అంగన్వాడీ పోషణ మాసం

*తరిగొప్పుల, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలపరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా పౌష్టిక ఆహారంపై శుక్రవారం



అవగాహనా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలపంచాయతీ అధికారి మాలతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు తమ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాలు తీసుకోవడం ప్రయోజనకరమని, ఆకుకూరలు, అంగన్వాడీ కేంద్రాలలో అందించే పాలు, గుడ్లు, బాలామృతం తదితర పోషకాహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం అందరిచే పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సొంటెక్క రాజు, జె.రాజు, కె.జ్యోతి, అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మీ, నరసమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు అడ్డుకట్ట వేద్దాం

*నర్మెట, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :*

దేశంలో నడుస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు అడుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండల మహాసభ సందర్భంగా సీతారాం ఏచూరినగర్‌లో పండుగ రాజారాం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల మహాసభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభకు హాజరైన, మోకు కనకారెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారుజ ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయని పేదవాడి కష్టాలు విద్యా వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్, మండల ప్రధానకార్యదర్శి ప్రజ్ఞాపూర్ నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమా మండల్, నాయకులు పాల్గొన్నారు






# నర్సంపేట వార్త

## రైతాంగానికి యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని నిరసిస్తూ నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో బిఆర్ఎస్, ఎంసిపిఐ(యు), సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో భారీ ఆందోళన రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది అన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానన్నా రేవంత్ రెడ్డి వాటి అమలులో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. యూరియా కోసం రైతుల ప్రాణాలు పోతున్న కాంగ్రెస్ సర్కార్ దున్నపోతు మీద వాన పడ్డ చందంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుల కష్టాలను ప్రజల



ఇబ్బందులను పట్టించుకుంటామని ఓట్లు వేయించుకున్న నాయకులు ఇప్పుడు ముఖం చాటేసారన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో ప్రజల వద్దకు వచ్చే కాంగ్రెస్ నాయకులను గల్లా బట్టి నిలదీయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కదారి కుమారస్వామి, పెసరు సాంబరాజ్యం, శనిగరం జంపయ్య ,ఎం సిపిఐ (యు) నాయకులు కొత్తకొండ రాజమోళి కేసెట్టి సదానందం అనుమాల రమేష్ ,కర్నె సాంబయ్య ,న్యూ డెమోక్రసీ నాయకులు , గట్టి కృష్ణ ,ఆకుల వెంకటస్వామి ,స్థానిక నాయకులు దేశిని సుదర్శన్ ,దండు రమేష్ ,బొల్లెని రాజీరు ,దేశిని ఆనందం ,బొల్లెని సాంబయ్య ,బొల్లెని మొగిలి , రవి ,కేశెట్టి శ్రీనివాస్ ,కేశెట్టి సాంబయ్య ,కొత్తకొండ నర్సయ్య ,కందికొండ సాంబయ్య గుర్రం రవి ఆకుల రాజేందర్ , పెసరు వీరస్వామి ,బొల్లిని రాజు ,గిరబోయిన పాణి ,అల్లం నరసయ్య , జవాజి చంద్రమోళి పోలైన విక్రమ్ ,బొల్లి నరేష్ ,తదితరులు పాల్గొన్నారు

## లంబాడీల ఆత్మగౌరవ సభకు బయలుదేరిన నాయకులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల్ నుండి లంబాడిలా ఆత్మగౌరవ సభకు లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఇందులో డివిజన్ కో కన్వీనర్ గుగులోతు సురేందర్‌నాయక్ మాట్లాడుతూ లంబాడిలకు కోయ కులాల మధ్య చిచ్చు పెట్టడం సరైనది కాదు సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులూ కులాల మధ్య విభేదాలు సృష్టించ్నడ సరైనది కాదు ఇటువంటటివి పునరావృతం కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి నాయకులు రవి, చిన్న బోజ్యా, దేవు, రమేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జువాలజీ విభాగంలో విస్తృతోపన్యసం

నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట జువాలజీ విభాగంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ గారు అధ్యక్షతన విస్తృతోపన్యసం నిర్వహించారు. సీకేఎం కళాశాల జువాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు “యానిమల్ బయోటెక్నాలజీ స్కోప్ అండ్ కాన్సెప్ట్“ అనే అంశంపై విద్యార్థులతో చర్చించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కులంకుశంగ ఉదాహరణలతో వివరణ ఇస్తూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ని వాడుతూ బయోటెక్నాలజీలో వస్తున్న మార్పులను విద్యార్థులకు సులభమైన పద్ధతిలో విశ్లేషణ చేశారు. జువాలజీ విభాగం ఇన్చార్జి గ్లోరీ తెలియజేస్తూ విద్యార్థులు ఇలాంటి విషయాల పట్ల మరింత జ్ఞానాన్ని పొందుతారని కళాశాలకు వచ్చి సమయానికి కేటాయించినందుకు సతీష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాజీరు, నిజాం, రాకేష్, సతీష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టఫ్ యాత్రను విజయవంతం చేయండి

నల్లబెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



టఫ్ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. మండల కమిటీ. అధ్యక్షులు. తంగెళ్ల భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని. మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందన్నారు. గరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇట్టి విషయంలో ఉద్యమకారుల యొక్క స్థితిగతులు ఆర్థిక ఇబ్బందులు వయోభారం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని ఉద్యమకారులకు మానవత దృక్పథంతో ఆదుకోవాలని, ఈనెల 21వ తేదీన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నల్లబెల్లి మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా జరగబోయే అటువంటి బస్సు యాత్రను విజయవంతం చేయాలని మేధావులు, విద్యార్థులు, ఉద్యమకారులు, కుల మతాలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు అన్ని వర్గాల ప్రజలు. ఇట్టి బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లాకు కన్వీనర్ గుబ రాజు, జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, మండల కోశాధికారి, ఓదెల రవి, మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో ముందస్తుగా బతకమ్మ పండుగ ఉత్సవాలను విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఎంతో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆటపాటలు పాడారు ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు తెలంగాణలో అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు తొమ్మిది రోజులపాటు ఎంతో మహిళలు ఆనందోత్సవాల మధ్య వైభవపీతంగా జరుపుకునే పండుగని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. హెచ్ఎం అండెం స్వరూప కరుణాకర్ రెడ్డి. ముదురు పద్మ, రోజా రాణి ,స్వప్న, నామాల సృజన ,శైలజ ,శిరీష, రజిత, దివ్య జ్యోతి, స్రవంతి, రమాదేవి ,గీత, సంధ్య, రోజా, శ్రావణి, రమ ,స్వాతి ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవివిరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

నర్సంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని ఇటుకలపల్లి గ్రామంలో శుక్రవారం జడ్.పి.హెచ్. ఎస్



ప్రధానో పాధ్యాయు రాలు పోతురాజు రమాదేవి ఆధ్వర్యం లో ఉన్నతాధి కారుల ఆదేశానుసారం గణితం బోధికులు బొల్లి వెంకటయ్యకు పదవి విరమణ వేడుక శాలువా మెమొంట మిఠాయిలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయులు 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి మంచి ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం ప్రతి ఉపాధ్యాయులకు ఆనందకరంగా భావిస్తూ ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అనే విధంగా వృత్తి ధర్మాన్ని కొనసాగించడం నేటి విద్యార్థులే భవిష్యత్తు భారత నిర్మాతలని గుర్తెరిగి ఆదర్శ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించడని 1997 సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు మండలం రైతు పాలెం గ్రామంలో పాఠశాల యందు ఉపాధ్యాయ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి పలు బదిలీలు తో 2024 సంవత్సరంలో ఇటుకలపల్లి జిల్లా ప్రజా పరిషత్ స్కూల్లో 16 నెలలుగా ఉద్యోగ విధులు నిర్వహించి పదవి విరమణ చెందడం పలు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏపిపిసి చైర్ పర్సన్ విజేత మాజీ చైర్పర్సన్ పొన్నం మహేశ్వరి, ఉపాధ్యాయులు జి కిరణ్, ఏ రవీందర్, బి కల్పనా, నాజ్ ఫాతిమా, కె డానియల్ పాల్, పి సుధాకర్, ఎస్ ప్రతాప్, బి రఘుపతి, ఏ ప్రభాకర్, జి ఆండాళ్, ఎం అరుణ, డి శ్రీలత, సిహెచ్ చందన, బి శ్రీనివాస్, ఈ లెనిన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామార్థ్యం పెంపొందించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలని స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల హాజరు పట్టికలను రికార్డులను పరిశీలించారు. పాఠశాలలోని బోధన విధానాన్ని టీఎల్ఎంను లైబ్రెరి పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కండ్లను శుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

కంటిలో నలకలు పడకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని నేత్ర వైద్య నిపుణులు సిందూర అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వచ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు 51మందికి నిర్వహించి మందులు పంపిణి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటిలో ఎలర్జి వచ్చినప్పుడు డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. విటమిన్ ఏ లోపం వల్ల చూపు మందగిస్తుందన్నారు. 9 నెలల నుండి 5 సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఏ విటమిన్ చుక్కల మందు వాడాలన్నారు. ఎండలో తిరిగే వాళ్లకు చల్వ కళ్ల జోడులు వాడాలన్నారు. ప్రాథమిక వైద్యాధికారి రాకేష్, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎం సరిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**ఇందిరమ్మ ఇండ్ల పేరట ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా**

**ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని తప్ప దోవ పట్టిస్తున్న దళారులు**

**ప్రకృతి సంపాదన అరిస్తే చూస్తూ ఊరుకోం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

టేకుమట్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

టేకుమట్ల మండల కేంద్రం, ఇతర ప్రాంతాల నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక



రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోక చేసి టేకుమట్ల తాసిల్దార్ కే విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి కొంతమంది దళారులు మూటగా ఏర్పడి. ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని తప్పుతోవ పట్టిస్తూ, వదుల సంఖ్యలో పర్మిషన్లు తీసుకొని, వందల సంఖ్యలో ట్రాక్టర్లను ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టేకుమట్ల ప్రకృతి సంపాదన హరిస్తే చూస్తూ ఊరుకోం. మండలంలో వారే ధరలను నిర్ణయించి ఉచితంగా ఇసుకను వాడుకోవాలని సూచిస్తే, కొంతమంది దళారులు, అధికారులు కుమ్మక్కై రోజుకు వందల సంఖ్యలో ఇసుక రవాణా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నియంత్రించాల్సిన అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైనాల రవీందర్, బండ శ్రీకాంత్, నాంపల్లి వీరేశం, పెరుమల్ల క్రాంతి, దొంతుల శ్రీనివాస్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, వైనాల యశ్వంత్, కొలుగూరి అనిల్, నాన్న వేణి రాజు, సోనేటి రమేష్, బొజ్జపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

చిట్యాల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణ బైకు అదుపుతప్పి మృతి చెందిన విషయం తెలిసిందే, పోస్టుమార్టం అనంతరం మృతుడి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో పరామర్శించి, ఓదార్చారు. కృష్ణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, బైరం భద్రయ్య, పెరుమాండ్ల రవీందర్, చిలుముల రమణాచారి, నేపాలి రాజేష్, బుర్ర రఘు,బుర్ర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**

చిట్యాల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు కళాశాలలో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించబడుతుందని తెలిపారు. సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

చిట్యాల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల కృష్ణ బైక్ పై నుండు పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిశీధర్ రెడ్డి పరామర్శించి, ఓదార్చారు. కృష్ణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు మణికుమార్, ఎర్ర రాకేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు .



## మత సామరస్యానికి ప్రవక్త బోధనలు ఐక్యతవైపు నడిపిస్తాయి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, సెప్టెంబర్19, ప్రభాతవార్త




శాంతి, మతసామరస్యానికి నిలయంగా ప్రవక్త బోధనలు మనల్ని ఐక్యతవైపు నడిపిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణం రాజీవ్ నగర్ లోని జామా మసీదు నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ముస్లింల ర్యాలీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ముస్లింలతో కలిసి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ బోధనలు శాంతి, సహనం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ఆయన సందేశాలు మతసామరస్యానికి మార్గదర్శకమన్నారు. మనం సమాజంగా ఐక్యతతో ముందుకు సాగాలంటే, ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ రోజు మనం మతం అనే పేరుతో విడిపోతున్న సందర్భాల్లో, ప్రవక్త బోధనలు మనల్ని మళ్ళీ ఒక్కటిగా చేసే పునాది కావాలన్నారు.

## లాభాల వాటా 35శాతం చెల్లించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు 35శాతం లాభాల వాటాను తక్షణమే అందజేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి భవన్ ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని లకిడీకాపూల్ వద్ద ఉన్న సింగరేణి భవన్ ముందు వివిధ ఏరియాలకు చెందిన టీబీజీకేఎస్ కార్యకర్తలు, నాయకులు హాజరై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దత్త ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ వచ్చిన నికర లాభాలను ఇప్పటివరకు ప్రకటించలేదన్నారు. ప్రతి ఏటా మాదిరిగా నికర లాభాలను ప్రకటించి, అందులో నుండి 35 శాతం వాటాను కార్మికులకు తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య కేంద్ర కమిటీ నాయకులు రత్న అవినాష్ బ్రాంచి నాయకులు బి కుమారస్వామి, గోవర్ధన్, స్వామి, మల్లారెడ్డి, సురేష్ వెంకట్రాజ్యం, బాపు, ప్రవీణ్ ,కిషన్, రమేష్, సర్వత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

భూపాలపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు న్యాయవాదులపై వరుసగా జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించడం జరిగింది. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వాలా శ్రవణ్ రావు మాట్లాడుతూ ఈ నెల 17న నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ సభ్యులు సాయి కుమార్, మరియు సిటీ సివిల్ కోర్ట్ నాంపల్లి చెందిన హనుమంత్ నాయక్ పై జరిగిన భౌతికదాడిని తీవ్రంగా ఖండిస్తూ అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఖ్వవిష్ణువర్ధన్ రెడ్డి న్యాయవాది అక్రమ అరెస్ట్ నిరసిస్తూ వెంటనే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సభల్లో న్యాయవాదుల రక్షణ చట్టం ప్రవేశ పెట్టి, ప్రభుత్వం తమ చిత్త శుద్ధిని చాటుకోవాలని. దేశ వ్యాప్తంగా సాధారణ పౌరుడి నుండి మొదలు కొని దేశ రాష్ట్రపతి వరకు న్యాయ సేవలు అందిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే ఒక రక్షణ కవచం లాగ, నిత్యం పనిచేస్తున్నారని పౌర హక్కులను కాపాడే సామాజిక కార్యకర్త, ఇంజనీర్, న్యాయవాది అని అలాగే చట్టం ముందు అందరూ సమానులే అని తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైస్ ప్రెసిడెంట్ బల్ల మహేందర్, జాయింట్ సెక్రటరీ సంగం రవీందర్, కోశాధికారి మంగళపల్లి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయక్, వేషాల రవీందర్, కందుల సుధారాణి, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## మందకృష్ణ పర్యటనను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఓదెలు.**

చిట్యాల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రేగొండ మండలంలో ఈనెల 24న మందకృష్ణ మాదిగ రానున్నట్లు , ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో గ్రామాలను పర్యటించారు. అనంతరం ఓదెలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆసరా పెన్షన్లను పెంచడం జరుగుతుందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లను పెంచే వరకు ఎమ్మార్పీఎస్ విశ్రమించబోదని హెచ్చరించారు. విహెచ్పిఎస్, సిపిహెచ్పిఎస్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రమేష్, రాధమ్మ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యా, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తుందని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని తద్వారా విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరెల పంపిణీపై చూపుతున్న శ్రద్ధ విద్యా, వైద్య రంగాల్లో చూపడంలేదన్నారు. రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు నెలల




తరబడి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చదువు పూర్తి చేసుకొని మరో కళాశాలకు వెళ్లే విద్యార్థులకు కాలేజి యాజమాన్యం రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ రాలేదని డబ్బులు కట్టి సర్టిఫికేట్లు తీసుకెళ్లాలని వేదిస్తున్నట్లు తెలిపారు. సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న హాస్టళ్లకు తక్షణమే నిదులు కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, ఔషదాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే విద్యా, వైద్య రంగాల్లో సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్, విక్రమ్, పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గిరిజన గ్రామాల్లో పాఠశాలలను నెలకొల్పాలి



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** జిల్లాలో గిరిజన గ్రామాల్లో పాఠశాలలు లేని చోట్ల పాఠశాలలను ఏర్పాటు చేయాలని గిరిజన సామాజిక చైతన్య వేధిక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన దక్షణమూర్తిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి అంబేద్కర్ పుస్తకాన్ని అందజేశారు. దళిత, గిరిజన, పేద పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సంతోష్, మందుల శ్రీరాములు, అప్పారావు, శంకర్, వినోద్ కుమార్‌లు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడేను పరిశీలించిన సబ్‌యూనిట్ ఆఫీసర్

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఇందిరానగర్ సబ్‌సెటర్, బిసి కాలనీలో నిర్వహించిన మెడికల్ క్యాంపు, ఫ్రైడే డ్రైడేను శుక్రవారం సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌లో వచ్చే వ్యాదులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. బిపి చెక్ చేసి నెలనెల మందులు ఇవ్వాలన్నారు. బిసి కాలనీలో తిమోపాస్, బ్లీచింగ్ వేయించడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మొత్తంగా 30మందిని పరీక్షించి 18మందికి రక్తపూత నమూనా పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, ఏఎన్ఎం అశ్విని, ఆశాలు రాధాబాయి, మమత, మాధవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల బస్సుయాత్ర విజయవంతం చేయాలి

**బయ్యారం, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని బయ్యారం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు అడిదెల వీరభద్రం తెలిపారు. ఈ బస్సుయాత్ర రాష్ట్రంలోని 584మండలాల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బస్సుయాత్ర తలపెట్టిడం జరిగిందన్నారు. ఈ నెల 21న మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంటుందని బయ్యారం మండలంలోని ఉద్యమకారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అడిదెల వీరభద్రం పిలుపునిచ్చారు.

## మానుకోట బిజెపి మంచి కార్యకర్తను కోల్పోయింది

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా బిజెపి యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం సాయికుమార్ మరణం బాధాకరమని జిల్లా ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు మార్తినేని ధర్మారావు అన్నారు. శుక్రవారం సాయికుమార్ సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం ఆహర్నిశలు పనిచేసిన వ్యక్తి మన మద్యలో లేకపోవడం బాధాకరం అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సభలో జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చీకటి మహేష్‌గౌడ్, గడ్డం అశోక్‌కుమార్, మదన్‌నాయక్, పూర్ణచందర్‌రెడ్డి, కిషన్‌నాయక్, వెంకన్న, పాండు, అర్జున్‌రావు, రాంబాబు, శంకర్‌నాయక్, భరత్, ఉప్పలయ్య, అశోక్, రామనర్సయ్య, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**గార్ల, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** మండలంలోని సీతంపేట గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కాంట్రాక్టర్ ఎంపిక విషయంలో చీటింగ్ చేసిన పంచాయతీ కార్యదర్శి అభిలాష్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీకి రూ.20లక్షలు మంజూరు చేయగా కాంట్రాక్టర్ ఎంపిక కోసం గ్రామ సభ నిర్వహించి డ్రా పద్ధతిలో ఎంపిక చేయగా ఆరు స్లిప్పులో ఒకే కాంట్రాక్టర్ పేరు రాసి డ్రా తీశారని ఏక పక్షంగా వ్యవహరించిన అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను అధికారినని చెప్పింది వేదం అన్నట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డిపిఓకు పిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాద్ బేగం, గట్టు సాయన్న, సర్వేష్, భద్రాజి, ఈర్య, కృష్ణ, భాస్కర్, రాజ్‌కుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో దొంగలించిన వ్యక్తి అరెస్ట్

**-టౌన్ సిఐ మహేందర్‌రెడ్డి**

**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆటో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని కురవి మండలం తట్టుపల్లికి చెందిన యాసారపు శ్రీకాంత్ ఆటో నడుపుతుండేవాడు. శుక్రవారం ఉదయం జిల్లాకేంద్రంలోని కూరగాయాల మార్కెట్ ఎదుట ఆటోను పార్క్‌చేసి మార్కెట్‌లో పని పూర్తిచేసుకొని బయటకు వచ్చి చూసే సరికి ఆటో కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో స్థానిక వైఎస్సార్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీస్‌లను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా ఆటో డ్రైవర్‌ను పట్టుకొని విచారించగా కురవి మండలం తాట్యతండాకు చెందిన బాదావత్ గాంధీ అని కూరగాయాల మార్కెట్ ఎదురుగా ఉన్న ఆటోను దొంగలించినట్లు నేరం ఒప్పుకున్నాడన్నారు. ఈ మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపి ఆటోను స్వాదీనం చేసుకున్నట్లు టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.




# రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేయాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

**మరిపెడ, సెప్టెంబర్19, ప్రభాతవార్త:** సహకార సొసైటిల ద్వారా రైతులకు వేగంగా, పారదర్శకంగా యూరియా పంపిణీ చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలకేంద్రంలోని సహకార సొసైటి, తెలంగాణ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో వచ్చే యూరియాపై రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. నూతన విద్యావిధానం ద్వారా పిల్లలకు విద్యా బోధనలు అందించాలని, ఉపాధ్యాయుల హాజరు పక్కాగా



ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యా, క్రీడలు, సాంస్కృతిక, మానసిక వికాస తరగతుల అంశాల్లో పిల్లలకు ప్రావీణ్యం కల్పించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, తహాశీల్దారు కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్, డిసిసి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, ఏవో సింగ్ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎస్బిఐ మేనేజర్ మహేష్

*నర్సింహులపేట సెప్టెంబర్19 ప్రభాత వార్త*

పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ఎస్బిఐ మేనేజర్ మహేష్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని సి ఎఫ్ ఎల్



ఎస్ బి ఐ నర్సింలపేట వారి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరు ఏ వృత్తిలో ఉన్నా కూడా గ్రామాల్లో ఉండే పరిసరాల పరిశుభ్రత పై వారానికి రెండు గంటల పాటు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ శీను భాష జ్యోతిష్ శివ పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య ఉంటే సిబ్బందికి సమాచారం అందించండి

### ఏ ఈ పాండు నాయక్

*నర్సింహులపేట సెప్టెంబర్19 ప్రభాత వార్త*

రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని ఏఈ పాండు నాయక్ అన్నారు శుక్రవారం



మండలంలోని జయపురం గ్రామంలో పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి అవగాహన కల్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ పంటపొలాలు ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైర్లు తెగబడిన అలాగే ట్రాన్స్ఫారం వద్ద ఫీజులు పోయిన మాకు సమాచారం అందిస్తే మేమే కరెంటు సమస్యను పరిష్కరిస్తామని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో లైన్మెన్ చలమయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

*నర్సింహులపేట సెప్టెంబర్19 ప్రభాత వార్త*

మహబూబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్స్ బాల బాలికల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గాడి పెల్లి సతీష్ ప్రధాన కార్యదర్శి తోట సురేష్ అన్నారు శుక్రవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికకు ఈనెల 21న మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేయడం జరుగుతుందని ఈ క్రీడల్లో పాల్గొనేవారు 55 కేజీల లోపు బరువు కలిగి మరియు 16 సంవత్సరాల లోపు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని ఇట్టి క్రీడల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు పదవ తరగతి మెమో జిరాక్స్ తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టం వితరణ....

*తొర్రూరు సెప్టెంబర్ 19 ప్రభాతవా*

ల్తయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కె.చంద్రశేఖర్ ఆర్య, ఫస్ట్ లేడీ ఆఫ్ ది డిస్టిక్ రాజేశ్వరి దంపతుల పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అన్నారం రోడ్డులో 250



మందికి అల్పాహార వితరణ,అమ్మాపురం జీకే తండా పాఠశాలలో బ్యాగులు వాటర్ బాటిల్స్, పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందికి చీరలు పంపిణీ, డయోబెటిస్ కార్యక్రమంపై అవగాహన,పెద్ద వంగర మండలం అవుతాపురం ఎంపీపీఎస్ పాఠశాలకు రూ.20 వేల రూపాయల విలువగల డిజె సౌండ్ సిస్టం స్పీకర్,అంగన్వాడి పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ చేసి, మొక్కలు నాటారు.గంట్లకుంట ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వాటర్ బాటిల్స్, క్రీడా సామాగ్రిని,సిబ్బందికి చీరలు. అంగన్వాడి పిల్లలకు పలకలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయా పాఠశాలల హెచ్ఎంలు బీమా, రమేష్ లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎక్కడ అవసరం ఉందో వెంటనే గుర్తించి అక్కడ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేష్,పిఆర్సి తమ్మెర విశ్వేశ్వరరావు,క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రటరీ శంకర్, సేవా తరుణి పాస్ట్ ప్రెసిడెంట్ రజిత. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్..

*తొర్రూరు సెప్టెంబర్ 19 ప్రభాత వార్త*

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా శుక్రవారం తొర్రూరు పట్టణంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ లో స్వచ్ఛ భారత్



కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ సేవా పక్షం కార్యక్రమం ద్వారా పక్షం రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,దీనిలో భాగంగానే రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి స్వచ్ఛ భారత్ చేపట్టడం జరిగింది అని తెలిపారు. స్వచ్ఛ భారత్ పథకం ద్వారా ధేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగు దొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడారనీ తెలిపారు ఈకార్య క్రమంలో బీజేపీ జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,గడల శేఖర్,ఆర్ .రాజ్ కు మార్,మండల ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్,గంధం రాజు,జలగం రవి,నూకల నవీన్,తూర్పాటి సాయి ముకేష్,సిహెచ్.విజయ్ కుమార్,తాటి జగదీష్,ధరావత్ తేజస్,కొంపెల్లి హరీష్,తూర్పాటి మోహిత్,సర్వి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ పై యూత్ కాంగ్రెస్ సంతకాల సేకరణ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

ఓట్ చోరీ పై ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంకు తోడుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సంద ర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మాట్లాడుతూ దొంగ హామీలు, దొంగ ఓట్లతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారని ఆయన విమర్శించారు. ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీని ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.

# తొర్రూరు వార్త

## ఇండ్లు ఇవ్వాలని, బతుకమ్మలతో నిరసన

*తొర్రూరు సెప్టెంబర్ 19 ప్రభాతవా*

డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూములు అర్హులైన పేదలకు ఇవ్వాలని శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద మహిళలు బతుకమ్మలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకూబ్, బొల్లం అశోక్ లు సంయుక్తంగా మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి



సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసామన్నారు. కానీ అధికారుల్లో స్పందన లేకపోవడంతో అర్హులైన పేద మహిళలు డబల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మ పండుగను చేస్తూ, పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈరోజు నుంచి తొమ్మిది రోజులు బతకమ్మ నిరసనలు తెలుపుతామని విజయదశమి దసరా పండుగ రోజు అర్హులైన పేదలతో గృహ ప్రవేశాలు చేస్తామని హెచ్చరించారు గత ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇండ్లను గత ప్రభుత్వ ఇవ్వలేక పోయిందని కనీసం, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం అయినా ప్రజల పక్షాన ఉంటుందని పేదలందరూ ఆశిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇచ్చిన మాటపై లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు శ్రీను, దరగయ్య, మమత, యాకన్న, తిమ్మిడి రవి, అమీర్, కొమ్మనబోయిన యాకయ్య, శ్రీలత, శోభ, ఎస్ కే సెమినా, వరలక్ష్మి ్మ, అమీనా, అరుణ, నాగమణి, ధర్మయ్య, రేణుక, కరుణ శ్రీ, యాకమ్మ, మంజుల, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు

*తొర్రూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

లంబాడీల ఆత్మగౌరవ సభకు శుక్రవారం తొర్రూరు నుండి లంబాడ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కో కన్వీనర్ దారావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై లంబాడీల జోలికొస్తే ఊరుకోమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు మాదని అన్నారు.గోండు,కోయ నాయకులు లంబాడీలపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ దారావత్ జై సింగ్ నాయక్, గిరిజన సామాజిక వేత్త జాటోత్ సాయికృష్ణ, లెక్చరర్ మాలోత్ హరి కిషన్ నాయక్, గుగులోత్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కోతుల బెడద నివారణకు సహకరించాలి

## పట్టణవాసులు పట్టించుకోకుంటే కష్టం

## డిసిసి కార్యదర్శి కొమ్మాలునాయక్

*గూడూరు, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త*

పట్టణంలో కోతుల బెడద నివారణకు స్థానికులు సహకరించాలని, బయటి గ్రామాల నుండి కోతులు తరలించేవారి పట్ల అప్రమత్తంగా ఉంటూ తమ వంతు భాధ్యత నిర్వహించాలని గూడూరుకు చెందిన డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ కోరారు. గూడూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన స్వంతడబ్బు రూ.లక్షలు వెచ్చించి వేల కోతులు పట్టించి సురక్షితంగా అడవుల్లోకి తరలించడం జరిగిందని, తద్వార గడచిన ఆరు మాసాలుగా పట్టణవాసులు, రైతులు ప్రశాంతంగా తమ పనులు తాము చేసుకుంటున్నారని, కూరగాయ మొక్కలు, పండ్ల చెట్లకు నష్టం కలగడంలేదని అన్నారు. ప్రధానంగా మహిళలు తమ నిత్య పనులకు కోతుల ఆటంకం లేక ఊపిరి పీల్చుకుంటున్నారన్నారు. అయితే ఇటీవల పక్క గ్రామానికి చెందిన కొంతమంది సుమారు రెండు వందల కోతులను గూడూరులో వదిలి వెళ్లారని, దీనిపై పట్టణవాసులెవరూ దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. దీనివల్ల మళ్లీ కోతుల సంఖ్య పెరిగిందని, మళ్లీ వాటిని పట్టించాలంటే తనపై ఆర్థికభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. అయినా పట్టణ ప్రజలకు తానిచ్చిన మాట మేరకు పందుగ ముందు కోతుల భాధ ఉండొద్దనే లక్ష్యంతో నాలుగైదు రోజులగా మళ్లీ 250 కోతులు పట్టించడం జరిగిందని, వాటిని అడవుల్లోకి సురక్షితంగా తరలిస్తున్నామని అన్నారు. చివరి కోతి వరకు పట్టించి వాటిని బయటికి తరలించడమే లక్ష్యంగా పని చేస్తున్నానని, కోతులు పట్టే వారికి మహబూబాబాద్‌లో ఇంటి స్థలం కూడా ఇప్పించి వారు ఇల్లు కట్టుకొని అక్కడే ఉండే విధంగా చేసానన్నారు. కోతుల బెడద నివారణలో భాగస్వాములు కావాల్సిన భాధ్యత పట్టణ పౌరులపై కూడా ఉందన్న విశయం విస్మరించవద్దన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఇకముందు ఎవరైనా బయటి గ్రామాల నుండి గూడూరులోకి కోతులు వదిలితే వారిని వదిలిపెట్టేది లేదని, స్థానిక మహిళల సహకారంతో వారికి తగిన గుణపాఠం చెపుతామని కొమ్మాలునాయక్ అన్నారు. పట్టించి బోనులో ఉంచిన కోతులను ఈ సందర్భంగా ఆయన విలేకరులకు చూపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రసూల్, శ్రీనివాస్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.






# సైన్స్ డ్రామా పోటీల్లో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ

*కేసముద్రం 19 సెప్టెంబర్ ప్రభాతవా*

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో



పాల్గొని తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని కేసముద్రం శ్రీ వివేకవర్ధని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.పాఠశాల విద్యార్థులు పింగిలి సాత్వకి, శాన్వి, బోళ్ల దర్శిని, భూక్య దివ్య, చందన, వైష్ణవి, ప్రణీత, మనసుని, కారుణ్యలు సైన్స్ డ్రామా కాంపిటీషన్లో పాల్గొని ఆధునిక వ్యవసాయంలో సామాన్య రైతులు అనుసరించాల్సిన పద్ధతులపై డ్రామా నిర్వహించా రన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, గైడ్ టీచర్ గా వ్యవహరించిన మేకల విష్ణును కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉత్సాహంగా ఎస్‌జిఎఫ్ క్రీడలు

## జోనల్‌స్థాయికి 144 మంది ఎంపిక

*గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక కొరకు రెండు రోజుల పాటు గూడూరులో నిర్వహించిన క్రీడలు ఉత్సాహంగా కొనసాగాయి. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 17న ఈ క్రీడోత్సవాలు ప్రారంభించగా వర్షం కారణంగా ఆ తెల్లవారి క్రీడలను




వాయిదా వేసి శుక్రవారం వేరే మైదానంలో వీటిని నిర్వహించి ఎంపిక ప్రక్రియను ముగించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి అండర్-14, అండర్-17 విభాగాలలో మొత్తం 600 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు వేరువేరుగా నిర్వహించారు. ఎంపిక ప్రక్రియలో ఆ మూడు క్రీడలు జోనల్ స్థాయిలో ఆడేందుకు 72 మంది బాలురు, 72 మంది బాలికలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల ముగింపు కార్యక్రమంలో హెచ్ఎంలు సత్యనారాయణ, సుజాత, ఒలంపిక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రేగ పాపయ్య, క్రీడల జోనల్, మండల సెక్రెటరీలు తుర్స వెంకటేశ్వర్లు, గుమ్మడి వెంకటేశ్వర్లు, పిడీలు సిద్దబోయిన వెంకన్న, జి భిక్షపతి, బి పుష్పలీల, జి లక్ష్మి, ఎం ప్రవీణ్, నిర్మల, రజిత పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో గో విజ్ఞాన పరీక్షలు

*గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

తెలంగాణ గోసేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ విద్యా సంస్థల్లో గో విజ్ఞాన పరీక్షలు నిర్వహించి ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్నారు. 'గోవు-పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం' అనే పేరుతో గోవు యొక్క ప్రాధాన్యతను, ప్రయోజనాలను వివరిస్తూ వివిధ అంశాలతో ముద్రించిన పుస్తకాలను విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు అందజేసి ఆ తర్వాత పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా గోసేవా ప్రముఖ్ కందాళం కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలోని 14 ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో సుమారు 1300 గోవిజ్ఞాన పుస్తకాలు పంపిణి చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 9 వేల మందికి వీటిని పంపిణి చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వారు జిల్లాస్థాయికి, అక్కడ ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. మండలంలో ఉత్తీర్ణులైన వారికి దాత వాంకుడోతు కొమ్మాలునాయక్ సహకారంతో జ్ఞాపికలు, అవార్డులు అందజేయడం జరుగుతున్నదని, శుక్రవారం గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులంలో విద్యార్థులకు షీల్డులు బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోసేవా కార్యకర్తలు పర్వతోజు నరేష్‌శాస్త్రి, రూపిరెడ్డి వెంకటరెడ్డి, అడ్డూరి లక్ష్మణచారి పాల్గొన్నారు.



# అంగన్వాడీ పిల్లలకు ఆట వస్తువులు పంపిణి

*కేసముద్రం,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ జిల్లా 320 ఎఫ్ గవర్నర్ కె.చంద్రశేఖర్ ఆర్య పుట్టినరోజు





సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీలోని సబ్ స్టేషన్ తండా అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు స్టడీ మెటీరియల్,ఆట వస్తువులు కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జోనల్ చైర్మన్ శ్రీరాములు,సభ్యులు బోగోజు నాగేశ్వర చారి, చింతా కరుణాకర్, మడిపెద్ది వెంకటేష్, అంగన్వాడీ టీచర్ సరోజ పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో ప్రమాదకరంగా బావి బొంద

## నీటి వరదతో ప్రాంగణమంతా బురదమయం

*గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న పురాతన బావి ఒకటి ప్రమాదకరంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు అది పూర్తిగా నిండిపోయి నీరంతా పాఠశాల ప్రాంగణంలోకి వస్తుండడంతో బురదమయంగా మారిపోయిన పరిస్థితి నెలకొని ఉంది. ఫలితంగా తరగతి గదులకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. చెప్పులు వేసుకొని ఆ బురద బాటలో వెళ్లలేకుండా తయారైంది. బావి సమీపంలోనే మధ్యాహ్న భోజనం కూడా తయారు చేస్తుండగా బురదలోనే విద్యార్థులు అక్కడ క్యూకట్టి అన్నం పెట్టించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



నీటితో నిండి ఉన్న ఈ బావి కొన్ని తరగతి గదుల పక్కనే ఉండడంతో గోడలకు, ఫ్లోరింగ్‌కు నిమ్ము వస్తున్నదని ఉపాధ్యాయులు తెలిపారు. దీనితో తమకు, విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఓ కార్యక్రమం గురించి శుక్రవారం పాఠశాలకు విచ్చేసిన డిసిసి కార్యదర్శి కొమ్మాలునాయక్‌కు హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు నీరు నిండి ఉన్న పాతబావి, పాఠశాల గ్రౌండ్ దుస్థితిని చూపించి సహకరించాలని కోరారు. కాగా మట్టి, మొరం పోయించే పరిస్థితి ప్రస్తుతం లేనందున తాత్కాలికంగా బావిలో నీరు బయటకు పోయే విధంగా కాలువ తీయిస్తామని, ఆ తర్వాత బావిని పూడ్చేందుకు చర్యలు చేపడతామని కొమ్మాలునాయక్ హామీ ఇచ్చారు. ఉన్నతాధికారులు కూడా ఈ పరిస్థితిపై దృష్టి సారించి శాశ్వత ప్రాతిపదికన ఇబ్బందులు తొలిగించే దిశగా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# ప్రణాళికబద్ధంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై డీఈవోలు, ఈఆర్ ఓ లతో జిల్లా కలెక్టర్లతో సమీక్ష**




**వరంగల్ బ్యూరో,19 సెప్టెంబర్ , ప్రభాత వార్త**

ప్రణాళిక బద్దంగా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లు మరియు డీఈవోలు, ఈఆర్ ఓ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో సరిపోల్చు కోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఈఆర్ ఓ లు, ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారులు సత్య పాల్ రెడ్డి, ఉమారాణి , తహసిల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, రవిచంద్ర రెడ్డి కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి రంజిత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

**-నాచారంలో జిల్లా ఎపిడమిక్ బృందం పర్యటన**

**-ప్రతి ఇంటిని డ్రైడే నిర్వహించినట్లు వెల్లడి**



**మల్హర్‌రావు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మల్హర్రావు మండలం నాచారం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు జిల్లా ఎపెడమిక్ టీం నాచారం గ్రామంలో పర్యటించారు. డెంగ్యూ కేసు గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఇంటిని డ్రైడే నిర్వహించారు. దోమల మందు స్ప్రే చేయించి, గ్రామస్తులకు డ్రైడేల పట్ల, సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిగా అవగాహన కల్పించారు. మురికిగుంటలో నీళ్లు ఉన్నట్లయితే వెంటనే గుంటలను పూడ్చివేయాలని, ఇంట్లో ఉన్న కూలర్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని, పూల కుండీలలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలన్నారు. ఇంట్లో వాడుకునే వాటర్ ట్యాంకులు సంపులు నీటిని ఎప్పటికప్పుడు తొలగించు శుభ్రపరచుకోవాలి త్రాగునీటిపై వాడుకునే నీటిపై ఎల్లప్పుడూ మూతలు వంచుకోవాలని సూచించారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేనట్లయితే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గునియా, కలర లాంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. కావున ఇంట్లో పాత సామాన్లు టైర్లు, వాడి పడేసిన కూలర్లు, పచ్చడి రుబ్బు రోళ్ళు, వాటర్ బాటిల్స్, సీసాలు, కొబ్బరి బోండాలు ఇంట్లో ఉంచరాదన్నారు. కొబ్బరి బొండాన్ని వాడేసిన తర్వాత ఆ కొబ్బరి బోండాన్ని కట్ చేసి పారవేయాలని, దోమల పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని, ప్రజలందరూ దోమతెరలు వాడాలన్నారు. తినే పదార్థాలు ఎప్పటికప్పుడు వేడి వేడిగానే తినాలని, పరిశుభ్రమైన నీటినే తాగాలని, వ్యవసాయ పనులకు వెళ్ళే అప్పుడు త్రాగునీటిని వేడి చేసుకొని కాచి తల్లార్చిన తర్వాత ఆ నీటిని వెంట తీసుకొని వెళ్లి ఆ నీటిని త్రాగాలన్నారు. జ్వరము అని తెలియగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని, ఆరోగ్య కార్యకర్తలను గాని, ఆశా కార్యకర్తలను గాని వెంటనే సంప్రదించాలన్నారు. జ్వరాలకు సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ భూపాలపల్లి జిల్లా ఆస్పత్రిలో గాని అన్ని రకాల పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయన్నారు. కావున ప్రజలందరూ ఈ సేవలను నద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని ప్రజలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ గ్రామ సందర్శన కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సుధాకర్, మలేరియ జిల్లా ఎప్పడమిక్ టీం సభ్యులు, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ కుమార్, తలకోటి పరమేశ్వర్, కాపర్తి రాజు, ఊరుగొండ గోపి, జిల్లా డ్రైడే ప్రత్యేక అధికారి కొంపెల్లి సతీష్, హెల్త్ అసిస్టెంట్ హెమ్ సింగ్, మహిళా హెల్త్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి , ఆశా కార్యకర్తలు ఐలమ్మ, సువర్ణ, లావణ్య, గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షఫీజు నోటిఫికేషన్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ పి.వెంకటయ్య సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 15 వరకు, అపరాధ రుసుము రూ.50లతో అక్టోబర్ 22వరకు గడువు ఉన్నట్లు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చుఅని, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు గమనించాలని తెలిపారు.

**- అక్టోబర్ 7నుంచి బీ-ఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు..:**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో బి-ఫార్మసీ (సిబిసిఎస్)రెండవ సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 7నుండి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ కోరారు.

**-అక్టోబర్ 15నుంచి బీ-ఫార్మసీ మొదటి సెమిస్టర్ పరీక్షలు..:**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని బీ - ఫార్మసీ నాన్ సిబిసిఎస్ మొదటి, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ, ఆరవ, ఏడవ సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 15నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ అక్టోబర్ 15, 16, 17తేదీలలో, రెండో సెమిస్టర్ అక్టోబర్ 7, 8వ తేదీలలో, సెకండ్ఇయర్ మూడోసెమిస్టర్ అక్టోబర్ 8,9వ తేదీలలో, నాలుగో సెమిస్టర్ అక్టోబర్ 10వ తేదీలలో, మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ అక్టోబర్ 13వ తేదీలో, నాలుగోసంవత్సరం ఆరవ సెమిస్టర్ అక్టోబర్ 13వ తేదీలో, ఏడవ సెమిస్టర్ అక్టోబర్ 14వ తేదీలో జరుగుతాయని మిగతా వివరాలకు వెబ్సైట్లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ కోరారు.



# మహిళా సాధికారతకు ప్రతీక బతుకమ్మ పండుగ

**- ఎంపీ కడియం కావ్య**

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :**

మహిళా సాధికారతకు ప్రతీక బతుకమ్మ పండుగ" అని ఎంపీ కడియం కావ్య అన్నారు. శుక్రవారం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళా సాధికారతకు నిదర్శనం అన్నారు. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం" అని పేర్కొన్నారు. కళాశాలను తొలిసారిగా సందర్శించిన కావ్యకు ప్రిన్సిపాల్ డా. కె.భిక్షాలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ డాక్టర్ భిక్షాలు కడియం కవితకు కళాశాల సమస్యలు, అవసరాలను వివరించారు. కడియం కావ్య స్పందిస్తూ అవసరమైన నిధుల సమీకరణలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కడియం కావ్య మహిళా అధ్యాపకులు విద్యార్థులతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య వరలక్ష్మి, డా.కె.అయిలయ్య, డా. వేణుగోపాల్ రెడ్డి, వెంకటేష్, కిరణ్, వీణ, జ్యోత్స్న, శ్రీవిద్య, ఆర్. వెంకటేశ్వర్లు, వీరయ్యనాయక్, విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యసన ప్రగతికి కృషిచేయాలి

**- ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**




జనగామ పట్టణంలోని స్థానిక సాయిరాం కన్వెన్షన్లో 12మండలాలకు చెందిన మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుచుకున్న ఉపాధ్యాయినీలు జిల్లా స్థాయిలో వాటిని ఎగ్జిబిట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరయ్యారు. టీఎల్ఎం ఎగ్జిబిట్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానంకు సంబంధించి ప్రతీమండలానికి పది చొప్పున మొత్తం 120ఎగ్జిబిషన్‌లు ప్రదర్శించారు. వాటిలో గణితానికి సంబంధించిన కొన్ని ఎగ్జిబిట్స్‌ను ఇంచార్జి కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని వాటిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చాలా నిష్ణాతులని వారు బోధన అభ్యసన ప్రక్రియలో టీఎల్ఎం ఉపయోగించి సమర్ధవంత బోధన చేస్తారని కొనియాడారు. చాలా ఎగ్జిబిట్స్ సంబంధించిన వాటిని ప్రతినిత్యం తరగతి గదిలో ప్రదర్శించి విద్యార్థులకు ఇంట్రెస్ట్‌ను కలగజేయాలని తెలియజేశారు. ప్రాథమికస్థాయిలో కృత్యాల ద్వారా ఎక్కువగా నేర్చుకుంటారని, వాటిని డిజిటలైజేషన్ చేసి వాటి ద్వారా నేర్పిస్తే సులభంగా ఇంకా ఎక్కువ నేర్చుకుంటారని తెలియజేశారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ టెక్నాలజీని అందిపుచ్చుకొని వాటిని ఉపయోగిస్తూ టీఎల్ఎం తయారుచేసి పాఠశాల తరగతి గదిలో బోధన చేసినట్లయితే 100శాతం పిల్లలు నేర్చుకుంటారన్నారు. పిల్లల స్థాయికి ఇంట్రెస్ట్ కు అనుగుణంగా టిఎల్ఎం తయారుచేసి అన్ని ప్రాథమిక తరగతులకు సమర్థవంతంగా బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు స్వంతంగా తయారుచేసిన గణితం, తెలుగు, ఇంగ్లీష్, పరిసరాల విజ్ఞానం నకు సంబంధించిన బోధనభ్యసన సామాగ్రి ని పరిశీలించి ఈ టీఎల్ఎం మెటీరియల్‌ను తరగతిగదిలో ఉపయోగించి విద్యార్థుల అభ్యసన ప్రగతికి కృషి చేయాలని వారిని కోరారు. ఈ మేళాలో ప్రదర్శించిన అన్ని ఎగ్జిబిట్స్‌ను వీడియోలుగా రూపొందించి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు అందుబాటు ఉంచాలని, అపుడు జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు మంచి అవగాహనతో వారి తరగతిస్థాయి అభ్యసన ఫలితాలు సాధిస్తారని అన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమమైన వాటిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు మేళా ప్రోగ్రామ్ ఇంచార్జి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రఘుజీ, డా.వెంకటేశం, రాజపాల్ రెడ్డి, సుధాకర్, రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు వసంత, పద్మ, హిమబిందు, రాంబాబు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా డా.అనిత, డా.దుర్గాప్రసాద్, డా.నరసింహారావు, ఝాన్సీలక్ష్మీబాయ్ వ్యవహరించారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన చిదురుల రామకృష్ణ

దుగ్గొండి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని స్వామిరావుపల్లి పాఠశాలలో చిదురాల రామకృష్ణ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న వరంగల్ జిల్లా స్థాయి కృత్య(టిఎల్ఎమ్) మేళ శంబునిపేట ఆవరణంలో నిర్వహించారు. దుగ్గొండి మండలం ఎంపిపిఎస్‌లో స్వామిరావుపల్లి



పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు చిదురాల రామకృష్ణ రూపొందించిన 1 నుంచి 5 తరగతుల వరకు సులభంగా గణిత, ప్రక్రియలు కూడిక, తీసివేత, గుణకారం, భాగహారములకు టీఎల్ఎంను రూపొందించడం జరిగింది. దీనికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందన్నారు. రాష్ట్ర స్థాయి టీఎల్ఎంకు పంపించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కృత్యాలను పాఠశాల స్థాయిలో అమలు పరిచి ప్రతి విద్యార్థి చదవటం, రాయటం, లెక్కలు చేయడంలో ముందంజలో ఉండేట్లు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా ఎంపికకు తోటి ఉపాధ్యాయులు స్నేహితులు అభినందించారు.

## సర్వే చేయించుకున్నారు.. పైసలిస్తలేరు

బయ్యారం, సెప్టెంబర్19, ప్రభాతవార్త:



ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే సిబ్బందికి సర్వే పూర్తి అయి ఏడాది కావోస్తున్నా పారితోషికం ఇవ్వడం లేదని పిఆర్టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి 150కుటుంబాలను ఒక బ్లాక్‌గా చేసి ఒక్కో బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను, పదిమంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను ప్రభుత్వం నియమించి సర్వే చేయించుకొని సర్వే డబ్బులు చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. కుల గణన ప్రారంభానికి ముందే పారితోషికం నిధులు విడుదల చేసి ఆశలు రేకెత్తించినా తర్వాత డబ్బులు ఇవ్వకుండా చోద్యం చూస్తుందని, ఇవ్వాల్సిన డబ్బులు ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండగానే వెనక్కి తీసుకొని ఇతర అవసరాలకు వినియోగించుకున్నట్లు తెలిసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సర్వే సిబ్బందికి ఇవ్వాల్సిన రెమ్యూనరేషన్ డబ్బులు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం

### -జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల

బయ్యారం, సెప్టెంబర్19, ప్రభాతవార్త:

జిల్లాలో పంట పండించే ప్రతి రైతుకు యూరియా అందజేస్తామని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట యూరియా పంపిణీ కేంద్రాన్ని డిఎస్పి తిరుపతిరావుతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడకుండా యూరియా సరఫరా చేస్తున్నామని, పట్టాపుస్తకాలు లేని రైతులకు వారి వద్ద ఉన్న కాగితాల ఆధారంగా యూరియా పంపిణి చేస్తున్నామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు. మండలంలో యూరియా పంపిణీపై ఇంచార్జ్ ఏవో రాజును అడిగి తెలుసుకున్నారు. యూరియా పంపిణిలో పోలీసుల సేవలను కొనియాడారు. సీఐ రవికుమార్, ఎస్సైలు, ఫయాజ్, నాగరాజు, తెజస్విని, సందీప్, అలీ, సతీష్ పాల్గొన్నారు.





## రక్తదానం చేసిన బిజెపి శ్రేణులు

బయ్యారం, సెప్టెంబర్19, ప్రభాతవార్త:

భారత ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టిన సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఉకే రామ్మూర్తి ఆధ్వర్యంలో ఇల్లందులో జరిగిన రక్తదాన శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం నుండి సందీప్, లోకేష్, యశ్వంత్, గౌతమ్, రామ్మూర్తి పాల్గొని రక్తదానం చేశారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడలను వేరుచేయాలనుకోవడం రాజకీయ కుట్ర

గార్ల, సెప్టెంబర్19, ప్రభాతవార్త:




ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించాలని చూడడం రాజకీయ కుట్రలో భాగమేనని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్ననాయక్ అన్నారు. శుక్రవారం గార్లలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో స్నేహభావంతో ఉన్న ఆదివాసి, లంబాడాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించబద్దాయని, ఆ ప్రకారంగా ఆదివాసి, లంబాడ బిడ్డలు రాబోయే రోజుల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, సురేష్, జగదీష్, అనురావపూడి తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు రిలే నిరాహార దీక్షకు దిగారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానుకోట గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ అనేక సమస్యలతో వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ సరిగా లేక మంచినీటి సమస్య ఏర్పడుతుందని, రోడ్లపై గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కాలనీలో దోమల నివారణకు మందు పిచికారి చేయాలని, కోతులను నివారించాలన్నారు. అదేవిధంగా గిరిప్రసాద్ నగర్, ఎల్.బిజి నగర్, ఆర్టీసీ కాలనీ, ఏటిగడ్డతండా, కంకర మిల్ కాలనీ వాసులకు స్మశాన వాటికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీపిరి యాకయ్య, భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, రజాక్, వెంకన్న, వినయ్, శ్రీనివాస్, మల్లేషం, సీతారాములు, సావిత్రి, విశ్వనాథం, గణేష్, పద్మ, శ్రీను, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దోర్నకల్ మండలంలోని అమ్మపాలెం, రామకుంటతండ, తోడేళ్లగూడెం, దోర్నకల్, తెల్లబండ తండాల్లో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు శుక్రవారం సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. ఈ దాడుల్లో 14లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని, 900లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశామన్నారు. ఐదుగురి నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐలు నాగేశ్వర్ రావు, నీరజ, ఎస్సైలు చంద్రశేఖర్, అశోక్ కుమార్, ఆర్.కిరిటి, హెడ్‌కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు యాదగిరి, వెంకటరమణ, శ్రీను, నర్సింగరావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆటో మెటిక్ మీటర్ రీడింగ్ రూపకల్పన

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్19, ప్రభాతవార్త:



హెచ్.టి విద్యుత్ వినియోగదారులకు బిల్లుల అందజేతలో వేగం, మరింత పారదర్శకత పెంచేందుకు ఆటో మెటిక్ మీటర్ రీడింగ్ వ్యవస్థను రూపొందించినట్లు మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.విజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మాన్యువల్ బిల్లింగ్ సమస్యలు తలెత్తకుండా ఈ విధానం ఎంతగానో దోహద పడుతుందన్నారు. అధిక సామర్థ్యం విద్యుత్ వినియోగించే పరిశ్రమలకు వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీటరు రీడింగ్స్ హైటెన్షన్ విద్యుత్ వాడుకునే కేటగిరిలో 55హెచ్‌పికి మించి సామర్థ్యం ఉంటే ఏడీఈ స్థాయి అధికారి, 55లోపు హెచ్‌పి ఉంటే ఏఈ స్థాయి అధికారి సేకరిస్తారన్నారు. ఈ విధానం ద్వారా విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు త్వరితగతిన గుర్తించవచ్చని తద్వారా సమయం వృధా కాదని తెలిపారు.

## రాంపురం హైలేవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

గార్ల, సెప్టెంబర్9, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రోడ్డు మౌలిక సదుపాయల నిధి పథకం కింద రాంపురం మీదుగా గార్ల, గుండ్రాతిమడుగు, మద్దివంచ రహదారి నుండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.20కోట్ల నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మరిపెడ డిసిసి చైర్మన్ జన్మదిన వేడుకలు

మరిపెడ, సెప్టెంబర్19, ప్రభాతవార్త:



మరిపెడ మండల డిసిసి చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## 65వ ఎస్‌జిఎఫ్ఐ క్రీడల ఎంపికలు

మరిపడ, సెప్టెంబర్19, ప్రభాతవార్త:



మరిపెడ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం 65వ ఎస్‌జిఎఫ్ఐ క్రీడల ఎంపికలు జరిగాయి. వివిధ పాఠశాలల నుండి ఎంపికైన క్రీడాకారులను జోనల్‌స్థాయికి పంపించడం జరిగిందన్నారు. దసరా సెలవుల అనంతరం జోనల్‌స్థాయి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు రాజకుమారి, ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్, మండలంలోని ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ కబడ్డీ పోటీలలో సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

వేలేరు సెప్టెంబర్19 (ప్రభాతవార్త):



69వ ఎస్.జి.ఎఫ్.ఐ వేలేరు మండల స్థాయి ఆటల పోటీలు 17 ,18 తేదీలలో మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ వేలేరు పాఠశాలలో నిర్వహించారు.17 వ తేదీన బాలికల విభాగంలో 14 సంవత్సరాలు17 సంవత్సరాలు కోకో,కబడ్డీ,వాలీబాల్ 18 తేదీన బాలుర విభాగంలో 14,17 సంవత్సరాలు కోకో,కబడ్డీ,వాలీబాల్ ఆటల పోటీలు ఎంపిక నిర్వహించారు. ఈ పోటీలలో సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ వేలేరు విద్యార్థులు కబడ్డీ విభాగంలో బహుమతులు సాధించారు.వీరిని స్కూల్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ ఫాదర్ ఎర్ర కిరణ్ అభినందించారు.ఈ మండల స్థాయి గేమ్స్ నిర్వహించినటువంటి ఎంఈఓ చంద్రమోళి వ్యాయామ ఉపాధ్యాయులకు కోచ్ లకు సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ ఫాదర్ ఎర్ర కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమకొండ నుండి ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

సెప్టెంబర్ 19, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :



దసరా పండుగ సందర్భంగా వరంగల్ రీజియన్ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా 21.09.2025నుండి 1.10.2025 వరకు ప్రత్యేక బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేయడం జరిగింది. మహాలక్ష్మి ్మ పథకం దృష్ట్యా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ రీజియన్ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అని రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ నుంచి ఉప్పల్, పరకాల, భూపాలపల్లి, కాలేశ్వరం, నర్సంపేట, మహబూబాద్, తొర్రూర్ మరియు జనగామ కు కూడా ప్రత్యేక బస్సులు నడపబడును అని అన్నారు. డిపోలవారీగా ప్రత్యేక బస్సుల వివరాలు: హనుమకొండ: 235జనగామ 197వరంగల్ 1 228వరంగల్ 2 104మహబూబాద్ 77నర్సంపేట 166పరకాల 138తొర్రూరు 66భూపాలపల్లి 72మొత్తం 1284 ప్రత్యేక బస్సులు ఉప్పల్ నుండి హనుమకొండకు దసరా సందర్భంగా నడపబడును అని అన్నారు. ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షి తంగా వారి గమ్యస్థానాలకు చేరుకొనుటకు ఈ ప్రత్యేక బస్సులను వినియోగించుకోగలరు అని వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ పోటీలలో ఎస్.ఆర్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సెప్టెంబర్19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఇండోర్ స్టేడియం,జి.డబ్ల్యూ.ఎం.సీ,వరంగల్, నిర్వహించిన ఖేలో ఇండియా అస్మిత కిక్ బాక్సింగ్ పోటీలలో కె.లిఖిత రెండవ స్థానం 37 వెయిట్ కేటగిరి,జి.హర్షిణి 27 బరువు కేటగిరీ,జి.దర్శిని,25 బరువు కేటగిరీ జి.కావ్య శ్రీ. బంగారు పతకాలు సాధించారు.వీరిని ఎస్.ఆర్(ప్రతిభ) పాఠశాల వరంగల్ విద్యార్థులను,కోచ్,ఎండి.అన్వర్ పాషాను జోనెల్ డైరెక్టర్,కవిత రెడ్డి ,ప్రిన్సిపాల్,ఆర్.వంధన, అభినందనలు తెలియజేసారు.



## ప్రజల భద్రత కోసమే కార్డెన్ సర్చ్

**కాటారం డిఎస్పి ఏ. సూర్యనారాయణ..**

కాటారం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని కాటారం డిఎస్పి ఏ. సూర్యనారాయణ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారు జామున కాటారం మండలం కొత్తపల్లిలో డిఎస్పీ, సీఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో 65 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని 12 ద్విచక్ర వాహనాలు, ఇద్దరు వ్యక్తుల నుంచి 40 లీటర్ల గుడుంబా, 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. భూ సంబంధిత గొడవల్లో పాల్గొని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలుంటామమని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి, గుడుంబా, ఇతర అక్రమ రవాణా వంటివి ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 ను సంప్రదించాలని, లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. అలాగే ముఖ్యంగా ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని డిఎస్పీ గారు కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కాటారం సిఐ ఈ. నాగార్జున రావు, ఎస్సైలు మహేందర్ కుమార్, శ్రీనివాస్, ఓం పాల్, మహేష్, మానస, 65 మంది సివిల్, టీజీఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగలకు వెళ్లే ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి**

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**

**దసరా సెలవులలో దొంగతనాల**

**అప్రమత్తంగా ఉండాలని సూచన**

ప్రభాత ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పండుగలకు వెళ్లే ప్రజలు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ద స రా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ.. పరిమిత వేగంలో ప్రయాణించాలని,మద్యం సేవించి వాహనం నడిపే రాదని కోరారు.రాత్రి పూట డ్రైవింగ్‌లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలిపారు.దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు.అదేవిధంగా ఇంటి నిర్మాణం ఇతర పనుల నిమిత్తం ఎవరైనా ఇతర రాష్ట్రాల నుంచి పనివాళ్లను తీసుకొచ్చినట్లయితే ముందుగా వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ నందు నమోదు చేసుకొని, వారి ఆధార్ కార్డు జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో అందజేయాలని, రాత్రి సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినట్లయితే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. ప్రజలు ఎవరైనా నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ హెచ్చరించారు.

## ఓసి 3లో విధులు బహిష్కరించిన వోల్వో డ్రైవర్లు

**ఎస్ వి ఎస్ యజమాన్యం వైఖరి పై డ్రైవర్ల ఆగ్రహం**

**ఎమ్మెల్యేను కలిసి మొరపెట్టుకున్న యూనియన్ నాయకులు**

**ఎస్వీఎస్ కంపెనీ యాజమాన్యం తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**వెంటనే వేతనాలు చెల్లించాలని ఆదేశం**

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



రాత్రి అనకాపల్లి వెనక పనిచేస్తే పండుగ పూట పస్తులుండాలా అని ఓసి త్రీ కాంట్రాక్ట్ కంపెనీ యాజమాన్యమైన ఎస్ వి ఎస్ తీరుపై వోల్వో డ్రైవర్లు శుక్రవారం తమ నిరసన వ్యక్తం చేశారు .వేతనాల చెల్లింపులో దాటవేత ధోరణి ప్రదర్శిస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ డ్రైవర్లు అందరూ మూకుమ్మడిగా విధులను బహిష్కరించారు. దీంతో గనిలో బొగ్గు రవాణా నిలిచిపోయింది. మొదట్లో ప్రతినెల పదో తేదీ వేతనాలు చెల్లించేవారని అనంతరం 15వ తేదీకి మార్చారని ప్రస్తుతం 20వ తేదీ వస్తున్న వేతనాలు ఇవ్వకపోవడంతో కడుపు మండిన డ్రైవర్లు నిరసన బాట పట్టి విధులు బహిష్కరించారు. ఈ విషయమై యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో డ్రైవర్ల పరిస్థితిని విన్న ఎమ్మెల్యే సంబంధిత ఎస్వీ ఎస్ కంపెనీ ప్రతినిధితో ఫోన్ లో మాట్లాడి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగ పూట డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని వెంటనే వారికి రావలసిన వేతనాన్ని చెల్లించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్ల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం స్పందించి వేతనాలు చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని యూనియన్ నాయకుడు డ్రైవర్లు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నెక్కొండ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

లారీ ఢీ కొని వ్యక్తి మరణించిన సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఖానాపురం మండలం బోటిమీది తాండకు చెందిన గుగులోతు ధన్య (47) అప్పలరావుపేట గ్రామం నుండి నెక్కొండ వైపు వస్తుండగా నెక్కొండ సమీపంలో ముందు వెళ్తున్న ఆటోను దికొని కిందపడ్డాడు.. అప్పుడే కేసముద్రం వైపు వెళ్తున్న లారీ అతని తలపై నుండి వెళ్లడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య ఒక కుమార్తె ఉంది.



# బీసీలపై అగ్రవర్ణ రాజకీయ పార్టీల వైఖరి మారాలి

**బీసీలకు విద్యా, ఉద్యోగ రాజకీయ**
**రంగంలో 42 శాతం ఇవ్వాలి**
**నవంబర్ 9న, భువనగిరిలో లక్ష మందితో**
**బీసీల రాజకీయ యుద్ధభేరి సభ**
**బీసీ సంక్షేమ సంఘం**
**జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

బీసీలపై అగ్రవర్ణ రాజకీయ పార్టీల వైఖరి మారకుంటే దేశంలో మరో స్వాతంత్ర్య పోరాటమే లక్ష్యంగా పోరాడేందుకు పార్టీలకతీతంగా, జెండాలకతీతంగా, కులాలకతీతంగా, బీసీ ఎజెండాతో బీసీ కుల సంఘాలన్నింటిని ఏకతాటిపైకి తీసుకొచ్చి అగ్రవర్ణ పార్టీల భరతం పడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం హన్మకొండలోని ఫాతిమా నగర్ లో గల వైష్ణవి గ్రాండ్ హోటల్ లో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర రాజకీయ మేధో మదన రాష్ట్ర స్థాయి సమావేశాలు రాష్ట్ర అధ్యక్షుడు భైరీ రవికృష్ణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర రాజకీయ మేధో మదన సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ నాయకులనుద్దేశించి మాట్లాడారు. శుక్రవారం వరంగల్ వేదికగా జరుగుతున్న ఈ రాజకీయ మేధో మదన రాష్ట్ర స్థాయి సమావేశంలో తీసుకున్న అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించినందుకు రాష్ట్ర కమిటీని ఆయన అభినందించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చేసిన బిల్లులను రాష్ట్రపతి, అలాగే అసెంబ్లీలో చేసిన చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆమోదించి బీసీలకు తగిన న్యాయం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లను తమిళనాడు రాష్ట్ర తరహాలో పెంచడానికి 9వ షెడ్యూల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ ను..రాష్ట్రంలో రాజ్ భవన్ ను ప్రభావితం చేస్తూ..బీసీలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. బీసీలపై బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లులను చట్ట రూపంలో తీసుకురావాలని కోరారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుండా..బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు దక్కకుండా అగ్రవర్ణ పార్టీలు చేస్తున్న కుట్రలను ఎండగడుతూ..బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి నవంబర్ 9న భువనగిరిలో లక్షలాది మంది బీసీ సైనికులతో బీసీల రాజకీయ యుద్ధభేరి మహాసభను నిర్వహించి అగ్రవర్ణ పార్టీల కుట్రలను ఎండగడతామని హెచ్చరించారు. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలని, లేకుంటే బిజెపికి వ్యతిరేకంగా బీహార్ ఎన్నికలలో బీసీలమంతా ప్రచారం నిర్వహించి..బిజెపి కుట్రలను చిత్తు చేస్తామన్నారు. స్వాతంత్ర్య సిద్ధించి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం మూలంగా బీసీలు అన్ని విధాలుగా నష్టపోతున్నారని, వెంటనే కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, బీసీ క్రిమీలేయర్ రద్దు, ఉన్నత న్యాయస్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల అమలు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వానికి 42 శాతం రిజర్వేషన్ల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సమాచార కమీషనర్లు, ప్రభుత్వ సలహాదారులు, రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీల జనాభా ప్రాతిపాదికన మంత్రులు, క్యాబినెట్ చైర్మన్ లు, సీఎం పేసి నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, ప్రభుత్వ సెక్రెటరీలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించాల్సిందేనన్నారు. బీసీల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా ముందుకు తీసుకెళ్లేందుకు బీసీ మేధావుల సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుని నవంబర్ 9న నిర్వహించబోయే భువనగిరి సభా వేదికగా రాజకీయ భవిష్యత్ ఎజెండాను ప్రకటిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ అధ్యాపకులు కూరపాటి వెంకటనారాయణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదురాజ్, బీసీ కులాల జేఏసీ అధ్యక్షులు కుందారాపు గణేష్ చారి, బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్, బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుకాల శ్యామ్ కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మనిమంజరి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెపు సమ్మయ్య, కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డా: చిర్ర రాజు గౌడ్, ప్రొఫెసర్ సంగాని మల్లేశ్వర్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజ్, పాండవుల సురేష్, కాసగాని అశోక్ గౌడ్, శోభరాణి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**

**భూపాలపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**



అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక అక్రమ రవాణా అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి పోలీసు, రెవెన్యూ, టీజీఎండీసీ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో తప్పుడు పత్రాల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేపట్టి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కట్టడాలకు ఇసుక ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ రంగ సంస్థల కోసం ఇసుక రవాణా కు టీ.ఎస్.ఎం.ఐ.డీ.సి ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇసుకతో పాటు మట్టికి కూడా అనుమతులు ఇవ్వాలని నియోజకవర్గంలో పరిశ్రమల నిర్మాణానికి సైతం ఇసుక ఉచితంగా అందించాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, ఇందిరమ్మ ఇళ్లకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. శాయంపేట మండలం నుండి స్థానిక పంచాయతీ కార్యదర్శి నుండి అనుమతితో ఉచితంగా పొందాలన్నారు. రాజకీయ పలుకుబడులు, ఒత్తిడులు ఎన్ని ఉన్న ఖచ్చితంగా అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.తహసీల్దార్లు అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వేలం వేయాలని అన్నారు.వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇసుక నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వం కేటాయించిన ధర ప్రకారం మాత్రమే అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రత్యేకంగా పంచాయతీ సెక్రటరీలకు రశీదు పుస్తకాలు ఈ నెల 25 వ తేదీ వరకు పంపిణీ చేయాలని మండలాలలో పోలీస్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో టామ్ టామ్ వేయించాలని సూచించారు.ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఇసుక రవాణా 24 తేదీ నుండి ఇసుక రవాణా కు కూపన్లు అందిస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాను, ఇసుక డంపులపై కచ్చితంగా కేసుకు నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ సెక్రెటరీలు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో ఎంపిడిఓలకు బాధ్యత అప్పగిస్తామని తెలిపారు.ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటలకు వరకు ఉచిత రవాణా కు అనుమతులు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, రవాణా శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీం ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అవగాహనకు దండోరా వేయాలని అన్నారు.ఇసుక డంపులను జిల్లా కలెక్టర్ సమక్షంలో వేలం జరగాలని సూచించారు. యూరియా అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మైనింగ్ ఏడి జయరాజ్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

**భూపాలపల్లి, సెప్టెంబర్19, ప్రభాతవార్త**

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సంగం కార్యాలయం నుండి శుక్రవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రణాళిక ప్రకారం ఓటరు జాబితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## సదస్సులో వచ్చిన దరఖాస్తులపై విచారణ వేగవంతం చేయాలి

భూపాలపల్లి, సెప్టెంబర్19, ప్రభాతవార్త




రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, అసైన్డ్ భూముల విచారణ, భూ భారతి, 22ఏ తదితర కీలక అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా దరఖాస్తుల స్థితిని తెలుసుకున్న కలెక్టర్ దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలంటే అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆధారంగా క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ రికార్డుల ప్రామాణికతను నిర్ధారిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకైనా సిద్ధమే

**ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్!!**

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాధర్నా**

భూపాలపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పుకున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని లేదంటే సమ్మె కైనా సిద్ధమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ హెచ్చరించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ముందు సింగరేణి కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోట పలుకుల రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం కార్మికులకు వాటా చెల్లించాలన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని సిఎండీతో జరిగే స్ట్రక్చర్ మీటింగ్లను బహిష్కరించడం జరిగిందని తెలిపారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని, అట్లాగే సింగరేణిలో నూతన గనులు రావాలని లేదంటే సింగరేణి భవిష్యత్తుకే ప్రమాదం అని తెలిపారు. సింగరేణి ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కార్మికుల కోసం హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రక్చర్ మీటింగ్లో అంగీకరించిన హామీలకు సర్క్యులర్ జారీ చేయాలని, కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ ఇన్కమ్ టాక్స్ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిరక్ష్య వైఖరి అవలంబిస్తుందని, ఇప్పటికైనా యాజమాన్యం తన మొండి వైఖరిని వీడి కార్మిక సమస్యలు పరిష్కరించాలని రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జీఎం కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, బ్రాంచ్ సెక్రటరీలు జి.సుధాకర్ రెడ్డి జి శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, రవికుమార్, విజేందర్, తాళ్ల పోశం సప్ప కృష్ణమూర్తి నారాయణ తాళ్ల పోశం పాటు సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు.




## ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

భూపాలపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



సింగరేణిలో కార్మికుల సమస్యలు పోరాటాల ద్వారా పరిష్కారం అవుతాయని, కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఏరియాలోని కేటీకే ఒకటో గనిలో శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఏఐటియుసి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశాలలో జరిగిన ఒప్పందాలను అమలు చేయించడంలో గుర్తింపు సంఘం దృష్టి సారించడం లేదన్నారు. యాజమాన్యానికి తొత్తుగా మారి స్ట్రక్చర్ సమావేశాలను బహిష్కరించినట్లు నాటకం మారుతుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే నిరసన కార్యక్రమాలు చేపట్టడం కాదని పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వాస్తవ లాభాల వాటా ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. మారుపేరులతో ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యను పరిష్కరించాలన్నారు. ఆగిపోయిన మెడికల్ బోర్డును వెంటనే పున ప్రారంభించి నూతన విధానాలు అమలు చేయాలన్నారు. జేఎంఈటీలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ యూనియన్ ల నుంచి సిఐటియులో చేరిన కార్మికులకు రాజిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కంపేటి రాజయ్య, బందు సాయిలు ,తోట రమేష్ ,బాబురావు ,దేవేందర్ పాల్గొన్నారు.

## లోపాలు లేని బిల్లింగ్ విధానం!!

**మరింత పారదర్శకత !!కచ్చితమైన బిల్లింగ్.**

భూపాలపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

హెచ్ టీ విద్యుత్ వినియోగదారులకు బిల్లుల అందజేతలో వేగం, మరింత పారదర్శకతను పెంచేందుకు ఖిఆటోమేటిక్ఖి మీటర్ రీడింగ్ వ్యవస్థను రూపొందించామని . భూపాలపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. మల్సూర్ తెలిపారు . విద్యుత్తు వినియోగదారులకు మాన్యువల్ బిల్లింగ్ సమస్యలు లేకుండా ఉండేందుకు ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ (ఏఎంఆర్) విధానం ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు . ఇందులో భాగంగా సర్కిల్లో అధిక సామర్థం విద్యుత్తు వినియోగించే పరిశ్రమలకు వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు . !! ప్రయోజనం.... మీటరు రీడింగ్స్ హైటెన్షన్ (హెచ్ టీ) విద్యుత్తు వాడుకునే కేటగిరీలో 55 హెచ్ పీకి మించి సామర్థం ఉంటే ఏడీఈ స్థాయి అధికారి , 55 లోపు హెచ్ పీ ఉంటే ఏఈ స్థాయి అధికారి సేకరిస్తారు. నాన్ స్లాబ్ రీడింగ్ ను లైన్ ఇన్స్పెక్టర్లు, స్లాబ్ రీడర్ ను ప్రైవేట్, జూనియర్ లైన్ మెన్లు సేకరిస్తారు. ఆటోమేటిక్ఖి మీటర్ రీడింగ్ విధానం వలన తప్పులు జరిగే ప్రసక్తి ఉండదని, విద్యుత్తు సరఫరాలో వచ్చే హెచ్చుతగ్గులు త్వరిత గతిన గుర్తించవచ్చని అన్నారు . సిబ్బంది సమయం వృధా కాదని తెలిపారు . ఏఎంఆర్ అంటే స్మార్ట్ మీటర్ సిస్టం విద్యుత్తు వినియోగాన్ని కొలిచే సాధనం. మీటరులో 4జీ కమ్యూనికేషన్ సిమ్ పెడతారు . దీంతో నమోదైన డేటా ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా హనంకొండ లోని సెంట్రల్ సర్వర్ కు చేరుతుంది. సిబ్బంది ఖర్చు లేకుండా 30 రోజుల్లో కచ్చితమైన బిల్లింగ్ పూర్తవుతుందని మంచు వివరించారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి..

కూసుమంచి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :

విద్యార్థుల హాజరు శాతం 90శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని జిల్లాపరిషత్ సీఈవో దీక్షారైనా అన్నారు. శుక్రవారం జీళ్లచెరువు ఉన్నతపాఠశాలను ఆమె ఎంఈవో బీవీ రామాచారి, ఎంపీడీవో రాంచంద్రరావుతో కలిసి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులనుద్దేశించి సీఈవో మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల హాజరుశాతం 75శాతం మాత్రమే ఉండడంతో ఆమె 90శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగినట్లుగా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఏడవ తరగతి చదివే విద్యార్థుల ఆంగ్లభాషా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదిలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆంగ్ల అక్షరాలన్నింటిని గుర్తించగలగాలి, మూడు అక్షరాల పదాలను చదవగలగాలి, రాయగలగాలి, దీని కొరకు నెల రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దాన్ని అనుసరించి 100శాతం కనీస సామర్థ్యాలు సాధించగలగాలని సూచించారు.

## మొక్కల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ప్రతీ పల్లెలో కూడ పచ్చటి వాతావరణంతో కళకళలాడాలని, మొక్కల పట్ల నిరక్ష్యం వహిస్తే సహించేది లేదని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. శుక్రవారం అమ్మగూడెం గ్రామంలో అవెన్యూ



ప్లాంటేషన్ ను ఆయన పరిశీలించారు. మొక్కలకు స్వయంగా ఆయన నీటిని అందించారు. మొక్కల పెంపకం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు బాధ్యతగా పని చేయాలని ఆయన చెప్పారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన చెప్పారు. పచ్చటి తివాచీ పరిచినట్లుగా ప్రతి రహదారికి ఇరువైపులా మొక్కలు పెంచాలని ఆయన అన్నారు. చెట్ల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, పంచాయతీ కార్య దర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ పై యూత్ కాంగ్రెస్ సంతకాల సేకరణ

నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఓట్ చోరీ పై ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంకు తోడుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మాట్లాడుతూ దొంగ హామీలు, దొంగ ఓట్లతో గద్దెనెక్కిన నరేంద్ర మోదీ



యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారని ఆయన విమర్శించారు. ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీని ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. నరేంద్ర మోదీ, ఎన్నికల సంఘం కమ్మక్కై దేశ ప్రజల ఓట్లను దొంగిలించారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యదవల్లి నాగరాజు, నాయకులు మద్రి శివ. కడియాల నరేష్, కొడిరెక్కల వినోద్, కాసాని సతీష్, గాయత్రి. పిట్టల సాయి, దేశబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.